



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



ఈ స్థలం [22 సెంట్లు]

అమ్మబడును




కె. అబెద్నేగో(రాజు బాబు ) : 9985998066

సిహెచ్. సురేష్ : 9959996243

RAYAVARAM MANDAL, RAYAVARAM VILLAGE, EGDT : 533346



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 177 | తూర్పుగోదావరి జిల్లా | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 20 మార్చి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


ఏపీలో జాబ్ క్యాలెండర్

## విడుదల

నోటిఫికేషన్లు ఎప్పుడంటే..



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలో 10,060 పోస్టుల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదలైంది. ఉగాది కానుకగా ఉద్యోగాల పండగ ప్రకటిస్తున్నట్లు మంత్రి లోకేశ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. వివిధ శాఖల్లో భర్తీ చేయనున్న పోస్టుల వివరాలను వెల్లడించారు. ఇకపై ఏటా ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల మిగతా .. 2లో..

కుట్రలపై ఏమరపాటు లేకుండా

# రాజీ లేని పోరాటం



శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో సీఎం చంద్రబాబు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉగాది షడ్రుచుల మాదిరిగానే మన జీవితాల్లో కష్టసుఖాలు ఉంటాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఉగాది పచ్చడి మన జీవితాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. పండుగలు మనకు ఆరోగ్యకరమైన జీవనశైలిని నేర్పిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాడుగుల నాగఫణి శర్మ పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం సీఎం మాట్లాడారు. "ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ మిగతా .. 2లో..

టిడ్కో ఇళ్ల దరఖాస్తుదారులకు డబ్బులు తిరిగి

## 83,865 మందికి రూ.174 కోట్లు చెల్లించాలి

పూర్తైన లక్ష టిడ్కో ఇళ్లను త్వరలో అందజేత – పట్టణాభివృద్ధి శాఖపై సీఎం సమీక్ష

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** గత ప్రభుత్వ కాలంలో టిడ్కో ఇళ్ల కోసం డబ్బులు చెల్లించి ఫ్లాట్ కేటాయింపులు పొందని దరఖాస్తుదారులకు వారి సొమ్మును తిరిగి మిగతా .. 2లో..

పశ్చిమాసియా

## ఉద్రిక్తతలు తగ్గాలంటే..

ఫ్రాన్స్ అధ్యక్షుడితో మోదీ ఫోన్ కాల్



**విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. పలు దేశాధినేతలతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడుతున్నారు. తాజాగా ఒమన్ సుల్తాన్, మలేషియా ప్రధాని, ఫ్రాన్స్ అధ్యక్షుడితో సంభాషించారు. ఘర్షణలు తక్షణమే తగ్గించాల్సిన ఆవశ్యకతపై చర్చించారు. ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్‌తో మాట్లాడినట్లు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు మిగతా .. 2లో..

## మైనర్లపై వేధింపులు..

అమెరికాలో తెలుగు యువకుడు అరెస్ట్

**విశ్వం వాయిస్ న్యూస్ :** ఆన్‌లైన్‌లో చిన్నారులను వేధిస్తున్న వ్యక్తులపై అమెరికా పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఈ వ్యవహారంలో ఇటీవల నలుగురిని అరెస్టు చేశారు. నిందితుల్లో బల్కం నాగరాజు అనే తెలుగు యువకుడు ఉండటం గమనార్హం. మైనర్లపై లైంగిక వేధింపులకు పాల్పడే వారి భరతం పట్టడమే లక్ష్యంగా న్యూ మెక్సికోలోని శాంటా ఫే పోలీసులు రహస్య ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో డిటెక్టివ్‌లు పలు వెబ్‌సైట్‌లు, యాప్‌ల ద్వారా రహస్య ఖాతాలను ఉపయోగించి నిందితులతో చాట్ చేశారు. ఈ నలుగురు నిందితులు మైనర్లను లైంగిక ప్రలోభపెడుతున్నట్టు గుర్తించారు. అనంతరం వారి ఆచూకీ తెలుసుకొని అదుపులోకి తీసుకున్నారు.

## ఏపీలో మరో మూడు రోజులు వర్షాలు



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాబోయే మూడు రోజులు ఏపీలోని వివిధ ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. గంటకు గరిష్ఠంగా 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయొచ్చని తెలిపింది. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా మిగతా .. 2లో..

# పరాభవం కాదు – ప్రాభవం

తెలుగు కళా వైభవాన్ని పునరుద్ధరిస్తున్న కూటమి ప్రభుత్వం

"పరాభవ" నామ సంవత్సరం అంటే అన్యాయం, అక్రమాలు, తప్పులు చేసే వారికి పరాభవమని, మంచి,న్యాయం చేసే కూటమి

"తెలుగుకు వెలుగు తెస్తున్న నేత"గా సీఎం చంద్రబాబునాయుడును అభివర్ణించిన మంత్రి దుర్గేష్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం తెలుగు కళా వైభవాన్ని పునరుద్ధరిస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ ఉత్సవాలను ప్రారంభించగా, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మిగతా .. 2లో..

దశల వారీగా ఉద్యోగ ఖాళీలు భర్తీ చేసేందుకు

## ప్రభుత్వం కృషి చేస్తోంది

♦ తాజా జాబ్ క్యాలెండర్ లో విద్యా, పోలీస్ శాఖల్లో ఖాళీల భర్తీకి ప్రాధాన్యం ఇవ్వటం శుభ పరిణామం

♦ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని ఆచరణ సాధ్యం చేస్తున్న మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు : హోం మంత్రి అనిత



**విశ్వం వాయిస్ న్యూస్ :** నిరుద్యోగ యువత కలలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా విడుదలైన జాబ్ క్యాలెండర్‌లో విద్యా, పోలీస్ శాఖల్లో ఖాళీల భర్తీకి ప్రాధాన్యం ఇవ్వడం శుభ పరిణామమని పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను మిగతా .. 2లో..

గ్యాస్, చమురు నిల్వల

## డేటా ఇవ్వండి..

కంపెనీలకు కేంద్రం ఆదేశం




**విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ దేశంలో ఇంధన అవసరాలకు అంతరాయం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా దేశంలోని చమురు, గ్యాస్ కంపెనీలకు ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. వాటి వద్ద ఉన్న మిగతా .. 2లో..

ప్రపంచానికి ఇది

## పరీక్షా సమయం : కేంద్రం



**విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమాసియాలో నెలకొన్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని భారత ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుత పరిస్థితులు కేవలం దేశానికే కాకుండా, యావత్ ప్రపంచానికి పరీక్షగా మారాయని పేర్కొంది. దేశ ఇంధన అవసరాలు తీరేలా చూసుకోవడానికి సంబంధిత దేశాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నామని తెలిపింది. ఈ మేరకు విదేశాంగశాఖ సహా వివిధ విభాగాల ప్రతినిధులు మీడియా సమావేశంలో వెల్లడించారు. "కువైట్ యువరాజుతో ప్రధాని మోదీ మాట్లాడారు. ఆయా దేశాలు, భాగస్వామ్య మిగతా .. 2లో..

అకాల వర్షాలపై

## అప్రమత్తంగా ఉండాలి


మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో రాబోయే 3-4 రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు (గంటకు 30-40 కి.మీ వేగంతో) వడగళ్లతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం అత్యవసర సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఇంచార్జ్ కమిషనర్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇతర ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం/ద్రోణి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని, ముఖ్యంగా రాయలసీమ, కోస్తాంధ్ర , ఉత్తరాంధ్ర జిల్లాల్లో తీవ్ర ప్రభావం ఉండే అవకాశముందని మంత్రి తెలిపారు. అరటి, మామిడి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలకు నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను త్వరితగతిన గుర్తించి, నష్టాన్ని నమోదు చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి మిగతా .. 2లో..

పశ్చిమాసియాకు

## వేలాదిగా యూఎస్ బలగాలు



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం ఇప్పుడే సద్దుమణిగే అవ కాశాలు కన్పించడం లేదు. ఇరాన్‌తో జరుగుతోన్న పోరును తదుపరి దశకు తీసుకెళ్లేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నట్లు మిగతా .. 2లో..

## ఖతార్‌కు భారీ దెబ్బ..

కోలుకునేందుకు ఐదేళ్లు..?



**విశ్వం వాయిస్ న్యూస్ :** దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది లాంటి ఇంధన ఉత్పత్తి క్షేత్రాలపై ఇరాన్ చేసిన దాడుల వల్ల ఖతార్‌కు భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఇరాన్ మిగతా .. 2లో..

## ప్రపంచానికి మరో గుబులు

అండర్‌సీ కేబుళ్లపై ఇరాన్ గురి..?



**విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు ఎప్పుడో తెలియని అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో ప్రపంచ దేశాల నెత్తిన మరో కత్తి వేలాడుతోంది..! ఇప్పటికే హర్మూజ్ అంతరాయాలు, గ్యాస్, చమురు క్షేత్రాలపై దాడులతో ఇంధన ధరలు భగ్గుమంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు కుదేలవుతున్నాయి. చమురు క్షేత్రాలపై దాడులతో యుద్ధం మరోస్థాయికి చేరిన నేపథ్యంలో ఇంటర్నెట్‌పై ఇరాన్ గురిపెట్టనున్నట్లు ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. హర్మూజ్‌లో ఇరాన్.. ఎర్ర సముద్రం దక్షిణ ముఖద్వారం బాబ్ అల్ మందేబ్ జలసంధిలోని సముద్రగర్భ కేబుళ్లను హూతీలు టార్గెట్ చేస్తారా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రెండుచోట్ల సముద్రం అడుగున వేల కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ కేబుళ్లు.. ప్రపంచ ఇంటర్నెట్‌కు అత్యంత కీలకం. వీడియో కాల్స్, ఈమెయిల్స్, బ్యాంకింగ్ లావాదేవీలు, ఏఐ సర్వీసులకు సంబంధించిన డేటానంతా మోసుకెళ్తాయి. ఎర్రసముద్రం అడుగునుంచి 17 కేబుళ్లు వెళుతున్నాయి. ఐరోపా, ఆసియా, ఆఫ్రికాలోని మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# రాజీ లేని పోరాటం

ఉగాది శుభాకాంక్షలు. మాడుగుల నాగఫణి శర్మ బాగా అర్థమయ్యేలా పంచాంగ శ్రవణం చేశారు. భగవంతుడు ఆయనకు చక్కని వాక్చాతుర్యం ఇచ్చాడు. ఈ పరాభవ నామ సంవత్సరం అన్నివిధాలా బాగుంటుందని చెప్పారు. ఉగాది పచ్చడి ఎంత ఇష్టంగా తింటామో.. పంచాంగ శ్రవణం కూడా అలానే వింటాం. సంపద కొంతమందికే సొంతం కాకూడదు.. అందరూ ఆనందంగా ఉండాలి. విలువలు పతనమైన రోజు జీవితాలు భ్రష్టుపడతాయి. అమరావతితో పాటు అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేసే బాధ్యత తీసుకున్నాం. కుట్రలపై ఏమరుపాటు లేకుండా రాజీలేని పోరాటం చేస్తా. 2024కు ముందు ఐదేళ్లూ పండుగలు జరుపుకోలేని పరిస్థితి ఉండేది. ఒక వ్యక్తి కారణంగా ఎక్కడ చూసినా భయం, విధ్వంసాలే. విలువలతో జీవనం గడిపేవారికి ఉన్న ఆనందం ఎవరికీ ఉండదు. అందరూ బాగుండాలనే ప్రణాళికతో ముందుకుసాగుతున్నాం. నీటి భద్రత, ప్రకృతి పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. నేను సీఎంగా ఉన్నప్పుడు మూడోసారి గోదావరి పుష్కరాలు చేస్తున్నాం. కృష్ణా పుష్కరాలను కూడా మూడోసారి నిర్వహించుకుంటాం." అని సీఎం అన్నారు. ఈ సందర్భంగా ఉగాది పురస్కారాలను సీఎం అందజేశారు. వివిధ రంగాల్లో సేవలందించిన 38 మందికి కళారత్న, 122 మందికి పురస్కారాలను అందించారు.

**ఉగాది రోజు తొలి సంతకం సీఎంఆర్ఎఫ్ ఫైల్‌పై..**

సీఎం చంద్రబాబు ఉగాది రోజున సీఎంఆర్ఎఫ్ ఫైల్‌పై తన తొలి సంతకం చేశారు. మొత్తం 6,787 మందికి ఆర్థికసాయం అందించే రూ.55.63 కోట్ల దస్త్రంపై సీఎం సంతకం చేశారు. అంతకుముందు తిరుమల, దుర్గగుడి అర్చకులు సీఎం చంద్రబాబుకు వేదాశీర్వచనం పలికారు. అనంతరం ప్రసాదాలు అందజేశారు.

# ఏపీలో జాబ్ క్యాలెండర్ విడుదల

చేస్తామన్నారు.

**తేదీల వారీగా నోటిఫికేషన్లు, పోస్టుల వివరాలు..**

**నా మాట నిలబెట్టుకున్నా: మంత్రి లోకేశ్**

"యువగళం పాదయాత్రలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నేను ఇచ్చిన హామీని ప్రజా ప్రభుత్వం నెరవేర్చడం చాలా సంతోషంగా ఉంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో 10,060 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఏ తేదీని వస్తాయో, ఎన్ని పోస్టులు భర్తీ చేస్తామో ప్రకటిస్తూ జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. నిర్దేశిత సమయంలోనే పరీక్షలు నిర్వహించి ప్రకటించిన అన్ని పోస్టులు భర్తీ చేస్తాం. సిలబస్ కూడా ముందుగానే ప్రకటిస్తాం. ఉద్యోగార్థులందరూ నైపుణ్యం పోర్టల్ నందు వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకోని అలర్ట్స్ పొందవచ్చు. ఇకపై ఏటా ఉగాదికి ఉద్యోగాల ప్రకటన పండగ ఉంటుంది. నా మాట నేను నిలబెట్టుకున్నాను. ఇక మీరు పోటీ పరీక్షలకు సిద్ధం అవ్వండి. ఉగ్యోగార్థులందరికీ ఉగాది శుభాకాంక్షలు" అని లోకేశ్ పేర్కొన్నారు.

# ఏపీలో మరో మూడు రోజులు వర్షాలు

తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చన్నారు. ఈ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉరుములతో కూడిన వర్షాలు పడే సమయంలో చెట్ల కింద, పొలాల్లో ఉండరాదన్నారు.

# గ్యాస్, చమురు నిల్వల డేటా ఇవ్వండి..

నిల్వలు, ఉత్పత్తి, వినియోగం, దిగుమతులకు సంబంధించిన సమాచారాన్ని షేర్ చేయాలని ఆదేశించింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలోపెట్టుకొని పెట్రోల్, సహజవాయువు సరఫరా గొలుసును పర్యవేక్షించేందుకు ఒక కేంద్రీకృత వ్యవస్థను ఏర్పాటుచేసే ఉద్దేశంతో ఈ నోటిఫికేషన్ జారీ చేసింది. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్‌కు కంపెనీలు ఈ వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది.

**ఇరాన్‌లో వెయ్యి మంది..**

దాదాపు వెయ్యి మంది భారతీయులు ఇరాన్‌లోనే ఉన్నారని విదేశీ వ్యవహారాల స్టాండింగ్ కమిటీకి కేంద్రం వెల్లడించింది. అలాగే ఉద్రిక్తతల వల్ల గల్ఫ్ దేశాల్లోని 23వేల మంది విద్యార్థులు సీబీఎస్ఈ పరీక్షలు రాయలేకపోయారని తెలిపింది. అయితే అభ్యర్థుల ఫలితాలను ఏవిధంగా ప్రకటిస్తామనే విషయాన్ని త్వరలో వెల్లడిస్తామని కొన్ని రోజుల క్రితం సీబీఎస్ఈ పేర్కొంది. యూనిట్ టెస్టులు, ప్రి-బోర్డ్, ప్రాక్టికల్, ప్రాజెక్టు వంటి ఇంటర్నల్ మార్కుల ఆధారంగా ఫలితాలను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

**ప్రపంచానికి ఇది**

# పరీక్షా సమయం : కేంద్రం

పక్షాలతో దౌత్యపరంగాను చర్చలు జరుపుతున్నాం. వీటి ఫలితంగా రెండు ఎల్‌పీజీ నౌకలను హర్మూజ్ జలసంధి మార్గంలో తీసుకురాగలిగాం" అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ పేర్కొన్నారు. మరోవైపు.. చిన్న, మధ్య తరహా, ఇతర వినియోగదారులకు పంపిణీ చేసేందుకుగానూ రాష్ట్రాలకు అధిక పరిమాణంలో బొగ్గును కేటాయించాలని బొగ్గు మంత్రిత్వశాఖ ఇప్పటికే కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

**పశ్చిమాసియా**

# ఉద్రిక్తతలు తగ్గాలంటే..

అవసరమైన చర్చలకు ప్రాధాన్యం ఇచ్చామని చెప్పారు. హర్మూజ్ జలసంధి మార్గంలో నౌకలు సురక్షితంగా వెళ్లే అంశానికి ఇరుదేశాలు కట్టుబడి ఉన్నాయన్నారు. మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతోనూ ఇదే విషయమై చర్చించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు మరో పోస్టు చేశారు. "పశ్చిమాసియా ప్రాంతంలోని నెలకొన్న పరిస్థితులు, అక్కడ ఉద్రిక్తతలు తక్షణమే తగ్గించాల్సిన ఆవశ్యకతపై చర్చించాం" అని పేర్కొన్నారు. ఘర్షణలకు ముగింపు పలికేలా చర్చలు, దౌత్య మార్గాలను పునప్రారంభించాల్సి ఉందన్నారు. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం నెలకొల్పేందుకు ఇరుదేశాలు సమన్వయంతో ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు.

# పరాభవం కాదు – ప్రాభవం

సహచర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును "తెలుగుకు వెలుగు తెస్తున్న నేత"గా అభివర్ణించారు. కళలకు సరైన ప్రోత్సాహం లభించినప్పుడే, వాటికి బాసటగా రాష్ట్ర ప్రభుత్వం నిలబడ్డప్పుడే అవి విరాజిల్లుతాయన్నారు. 2019-2024 గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన తెలుగు కళా, సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కవులు, కళాకారులు, రచయితలను గౌరవించడం ద్వారా సమాజంలో చైతన్యాన్ని నింపుతున్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో నిలిపివేసిన కందుకూరి పురస్కారాలు, ఉగాది పురస్కారాలను సీఎం ఆదేశాల మేరకు తిరిగి నిర్వహిస్తున్నామని, తెలుగు రాష్ట్రం, జాతి కోసం సమున్నతంగా కృషి చేసిన మహానుభావుల ఆశయాలు ముందుకు తీసుకెళ్లి భావితరాలకు స్ఫూర్తినిస్తున్నామన్నారు. దశాబ్దాలుగా గుర్తింపుకు నోచుకోని కోనసీమ ప్రభల తీర్థాన్ని అధికారిక పండుగగా గుర్తించిన ఘనత సీఎం చంద్రబాబుదేనని గుర్తుచేశారు. మహానుభావుల జయంతులు, వర్ధంతులు నిర్వహించాలని సూచించారు. కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నామని.. నిరుద్యోగుల కోసం 10 వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం, దివ్యాంగులకు దివ్యాంగ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. "పరాభవ" నామ సంవత్సరం అంటే అన్యాయం, అక్రమాలు, తప్పులు చేసే వారికి పరాభవమని, మంచి,న్యాయం చేసే కూటమి ప్రభుత్వానికి ఇది "ప్రాభవ" (విజయ) సంవత్సరమని మంత్రి దుర్గేష్ వ్యాఖ్యానించారు. ఉమ్మడి రాష్ట్రంలో, విభజిత రాష్ట్రంలో కళలు, సంస్కృతికి పెద్ద పీట వేసింది సీఎం చంద్రబాబునాయుడు అని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. పురస్కారాలు పొందిన ప్రతి ఒక్కరూ ఆంధ్రజాతికి మళ్లీ వెలుగులు వస్తున్నాయని అన్నట్లుగా చెప్పారు. ఇది ఒక ప్రత్యేకత ఉన్న ముఖ్యమంత్రి గొప్పదనం అని కొనియాడారు.మన చరిత్ర, సంస్కృతి, కళారీతులను పోషించుకోవాలని అప్పుడే ముందుకు వెళ్తామని నమ్మిన నాయకుడు సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఈ క్రమంలోనే ఉగాది పర్వదినాన్ని అద్భుతంగా నిర్వహించుకుంటున్నామన్నారు.సమాజంలో వివిధ రంగాల్లో, వివిధ కళా రీతుల్లో అద్భుతంగా రాణిస్తూ లబ్ద ప్రతిష్టులుగా ఉన్న కవులు,కళాకారులు, రచయితలను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు.కళాకారులు సున్నిత మనస్కులు అని, రాగద్వేషాలు ఉండవని, మణులు, మాణిక్యాలు ఏమీ కోరుకోరని కేవలం చప్పట్లకు ఆనంద పడతారన్నారు. ఈ క్రమంలో అందరూ రాష్ట్రము అభివృద్ధి చెందాలని, కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్లేలా ఆశీర్వదించాలని కోరారు. మంచి మనసుతో, అమృత హస్తాలతో ఆశీర్వదిస్తే ఆనందదాయకంగా ఈ ఏడాది ముందుకు వెళ్తుందన్నారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ సహచరులతో కలిసి ఉగాది పచ్చడిని స్వీకరించారు. ప్రముఖ సిద్ధాంతి మాడుగుల నాగఫణి శర్మ గారి పంచాంగ శ్రవణాన్ని ఆసక్తిగా ఆలకించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన కళాకారులను, రచయితలను ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మరియు స్వయంగా కళాకారుడైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా సంస్కృతి, సాహిత్యం, సంగీతం, నృత్యం, సామాజిక సేవ, జర్నలిజం, పెయింటింగ్, కళలు తదితర విభాగాల్లో కమిటీ ఎంపిక చేసిన 161 మందికి ఉగాది, కళారత్న(హంస) పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**దశల వారీగా ఉద్యోగ ఖాళీలు భర్తీ చేసేందుకు**

# ప్రభుత్వం కృషి చేస్తోంది

నిలబెట్టుకుంటూ, ప్రతి ఉగాది సందర్భంగా ఉద్యోగాల పండుగను ప్రకటించడం ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. యువతకు భరోసా కల్పిస్తూ, పారదర్శకమైన నియామకాల ద్వారా రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న నాయకత్వాన్ని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు హోం మంత్రి అనిత ఉగాది శుభాకాంక్షలతో పాటు ఉద్యోగావకాశాలపై ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**అకాల వర్షాలపై**

# అప్రమత్తంగా ఉండాలి

ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు.

**రైతులకు సూచనలు**

పండిన పంటలను సాధ్యమైనంత త్వరగా సేకరించి భద్రపరచాలి

వడగళ్ల వాన, ఈదురుగాలుల సమయంలో పొలాల్లో ఉండకూడదు

వ్యవసాయ యంత్రాలు, పరికరాలను సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలి

పండ్ల తోటలకు రక్షణ చర్యలు తీసుకోవాలి

పిడుగులు పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద నిలబడకూడదు, సురక్షిత ప్రదేశాల్లో ఆశ్రయం పొందాలి

ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అకాల వర్షాలతో కొంతమేర ఉష్ణోగ్రతలు తగ్గి ప్రజలకు ఉపశమనం లభించినప్పటికీ, పంటలు, ఆస్తులకు నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

**పశ్చిమాసియాకు**

# వేలాదిగా యూఎస్ బలగాలు

తెలుస్తోంది. అందులోభాగంగా వేలాదిగా యూఎస్ బలగాలను పశ్చిమాసియాకు తరలించాలని యోచిస్తున్నట్లు సమాచారం. అమెరికా అధికారులు ఈ విషయం తెలిపినట్లు రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది. దాని ప్రకారం.. 'పశ్చిమాసియాలో తమ కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు వేలాది మంది సైనికులను అక్కడ మోహరించాలని ప్రభుత్వం యోచిస్తోంది' అని ఆ అమెరికా అధికారి పేర్కొన్నారు. వైమానిక, నావికాదళాల ద్వారా హర్మూజ్ జలసంధి మీదుగా చమురు ట్యాంకర్ల రవాణాకు రక్షణ కల్పించే విషయంపైనా ప్రభుత్వం చర్చలు జరిపినట్లు వెల్లడించారు. అయితే, ఇందుకోసం ఇరాన్ తీర ప్రాంతంలో యూఎస్ సైన్యాన్ని మోహరించాల్సి రావచ్చన్నారు. వీటితో పాటు ఇరాన్ చమురు ఎగుమతులకు కీలకమైన ఖర్గ్ ద్వీపానికి యూఎస్ బలగాలను పంపే విషయంపైనా మాట్లాడుకున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఈ ఆపరేషన్ అత్యంత ప్రమాదకరమైనదని యూఎస్ అధికారి ఒకరు హెచ్చరించారు. ఈ ప్రణాళికలన్నింటిపై చర్చలు జరిగినప్పటికీ.. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. కాగా.. ఈ చర్చల విషయంపై పెంటగాన్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇదిలాఉండగా.. గతనెల 28న యుద్ధం ప్రారంభమైనప్పటినుంచి ఇరాన్‌పై 7,800కు పైగా దాడులు చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ క్రమంలో ఇప్పటివరకు ఇరాన్‌కు చెందిన 120 నౌకలను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ఈ యుద్ధంలో ఇప్పటివరకు 13 మంది యూఎస్ సైనికులు మరణించగా.. సుమారు 200 మంది గాయపడినట్లు తెలిపింది.

# ప్రపంచానికి మరో గుబులు

ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో వీటిదే ప్రధానపాత్ర. అలాగే పర్షియన్ గల్ఫ్‌లో కూడా. భారతదేశ విదేశీ డేటా కనెక్షన్లకు ఇవి కీలకం.

**టెక్ కంపెనీల్లో వణుకు..**

అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలు గల్ఫ్ దేశాల్లో డేటాసెంటర్ల కోసం బిలియన్ల కొద్దీ డాలర్లను కుమ్మరించాయి. ఈ ప్రాంతాన్ని కృత్రిమ మేధకు ఒక ముఖ్యమైన కేంద్రంగా మార్చాలన్నది టెక్ సంస్థల ప్రణాళిక. ఆసియా, ఆఫ్రికా ఖండాల్లోని యూజర్లు, మార్కెట్లను డేటా సెంటర్లతో ఈ కేబుళ్లు అనుసంధానిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీమైన్స్ అమర్చడం, ఉద్దేశపూర్వకంగా కత్తిరించడం, ఏదైనా ప్రమాదం వంటివి జరిగితే కొన్ని వారాలు లేక నెలలు పనిచేయవు. ఎందుకంటే.. దెబ్బతిన్న కేబుళ్లను సరిచేసేందుకు ప్రత్యేక నౌకలు ఆ జలసంధుల వద్దకు వెళ్లాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో అలా వెళ్లడం అసాధ్యంగా కనిపిస్తోంది. ఇరాన్ అనుబంధ గ్రూప్ హూతీ తన మిత్రులకు మద్దతుగా ఎర్రసముద్రంపై విరుచుకుపడుతుంటుంది. హమాస్‌పై ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా 2024లో ఎర్రసముద్రంలో పలు కేబుళ్లపై దాడులు చేసింది. దాంతో ఆసియా, ఆఫ్రికాలో ఇంటర్నెట్ వేగం నెమ్మదించింది. వాటిని సరిచేయడానికి నెలల సమయం పట్టింది. ఇప్పుడు హర్మూజ్‌లో ఇరాన్ సీమైన్స్‌ను పరిచిన సంగతి తెలిసిందే. ఇవి ఇంటర్నెట్‌కు ప్రమాదంగా పరిణమించాయి.

**యాక్సెస్ పాయింట్లు ఉన్నాకానీ..**

ఇదిలాఉంటే, ప్రస్తుతం సముద్రగర్భంలో 300కు పైగా కీలక ఫైబర్ ఆప్టిక్ లైన్లు ఉన్నాయి. ఫోన్‌కాల్స్, రోజువారీ జరిగే బిలియన్ డాలర్ల అంతర్జాతీయ నగదు లావాదేవీలు, దౌత్య సందేశాలు వంటివి వీటినుంచే సాగుతుంటాయి. ప్రపంచ కమ్యూనికేషన్లలో 90శాతానికి ఇవే ఆధారం. శాటిలైట్ కనెక్షన్, ఉపరితల కేబుళ్లతోపాటు ప్రపంచ కమ్యూనికేషన్ వ్యవస్థలకు సముద్రగర్భ కేబుళ్లు అత్యంత కీలకంగా వ్యవహరిస్తాయి. సాధారణంగా, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు బహుళ యాక్సెస్ పాయింట్లను ఏర్పాటుచేస్తారు. ఏదైనా సమస్య వల్ల ఒకటి విఫలమైనా.. మిగిలిన పాయింట్ల నుంచి వినియోగదారులకు ఇంటర్నెట్ అందుతుంది. అయితే సేవలు నెమ్మదిస్తాయి.

# ఖతార్‌కు భారీ దెబ్బ..

దాడుల కారణంగా లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ ఎగుమతుల్లో 17 శాతం వరకు ఉత్పత్తి చేసే కేంద్రాలు దెబ్బతిన్నాయని ఖతార్ ఎనర్జీ సీఈవో సాద్ అల్-కాబీ వెల్లడించారు. వాటి మరమ్మతులకు మూడు నుంచి ఐదేళ్లు పడుతుందని చెప్పారు. ఖతార్‌లో ఈ తరహా దాడులు జరుగుతాయని తాను కలలో కూడా ఊహించలేదని, ముఖ్యంగా రంజాన్ మాసంలో తమ సోదర దేశం ఈ విధంగా చేస్తుందని అనుకోలేదని ఖతార్‌ఎనర్జీ సీఈవో పేర్కొన్నారు. ఎల్ఎన్‌జీ సరఫరాలకు సంబంధించి ఇటలీ, బెల్జియం, దక్షిణ కొరియా, చైనాలతో కుదుర్చుకున్న ఒప్పందాలపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా దెబ్బతిన్న కేంద్రాల పునర్నిర్మాణానికి 26 బిలియన్ డాలర్లు ఖర్చు అవుతుందన్నారు.

**సాయం చేస్తాం..**

హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో హర్మూజ్ విషయంతోపాటు ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి అవసరమైన సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, జపాన్ దేశాలు పేర్కొన్నాయి. ఇరాన్ దాడులను ఈ దేశాలు ఖండించాయి. దాడులను తక్షణమే ఆపాలని పిలుపునిస్తూ.. ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

**టిడ్కో ఇళ్ల దరఖాస్తుదారులకు డబ్బులు తిరిగి**

# 83,865 మందికి రూ.174 కోట్లు చెల్లించాలి

చెల్లించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 83,865 మంది దరఖాస్తుదారులకు సుమారు రూ.174 కోట్లను వెనక్కి ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో నిర్మాణం పూర్తయిన టిడ్కో ఇళ్లను త్వరలోనే లబ్ధిదారులకు అందజేయాలని సీఎం సూచించారు. ప్రస్తుతం నిర్మాణం పూర్తయిన 1,00,875 టిడ్కో ఇళ్లకు గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. లబ్ధిదారులు ఇళ్లలోకి త్వరగా ప్రవేశించేలా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో పట్టణాభివృద్ధి శాఖపై సమీక్ష నిర్వహించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం, లబ్ధిదారుల ఎంపిక, పంపిణీ ప్రక్రియపై అధికారులు వివరాలు సమర్పించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి పీ.నారాయణ, మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, సీడీఎంఏ డైరెక్టర్ సంపత్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. టిడ్కో ఇళ్ల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి లబ్ధిదారులకు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

# మన్రేగా పరిరక్షణ యాత్రలో వైఎస్ షర్మిల

**భీమిలి నియోజకవర్గం కోరాడ గ్రామంలో రచ్చబండ**

**ప్రజల సమస్యలు విన్న కాంగ్రెస్ నేత**

**మన్రేగా చట్ట పునరుద్ధరణకు మద్దతు కోరింపు**



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ యాత్ర విశాఖపట్నం జిల్లాలో కొనసాగింది. భీమిలి నియోజకవర్గంలోని కోరాడ గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలు, కరువు పరిస్థితుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. గ్రామస్తులు తమకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించగా, ప్రభుత్వ హామీల అమలులో వైఫల్యాలపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. రచ్చబండ వేదికగా ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కలిగిన ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొన్ని చట్టాల వల్ల ఉపాధి హామీ పథకానికి నష్టం కలగవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. మన్రేగా చట్టాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ఈ పథకం పునరుద్ధరణకు ప్రజలు మద్దతు ఇవ్వాలని షర్మిల కోరారు. భీమిలి ప్రాంత ప్రజలు కూడా ఈ యాత్రకు మద్దతు తెలుపుతున్నట్లు ఆమె తెలిపారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# ఎడిటర్ వాయిస్

## దుష్టుల నుంచి దూరం.. బాబు ఉగాది సందేశం

ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త తెలుగు సంవత్సరాది వేళ ఆధ్యాత్మికతతో కూడిన ప్రసంగం చేస్తూనే ప్రజలకు అందులో సందేశం కూడా ఇచ్చారు. ఏపీలో గడచిన కాలంలో అభివృద్ధిని ఆయన తెలియచేస్తూ అయిదేళ్ల వైసీపీ హయాంలో ఏ విధంగా విధ్వంశం రాష్ట్రానికి జరిగింది అన్నది తెలియజేసే ప్రయత్నం చేశారు. అంతే కాదు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని కొనసాగనివ్వాలని బాబు కీలక సూచన చేయడం విశేషం. మధ్యలో దుష్టులు చేసే ప్రయత్నాలను గమనించాలని ఏమరుపాటుతో వ్యవహరించకూడదని హెచ్చరించడం విశేషం.

**అప్రమత్తంగా ఉండాలి :** రాష్ట్రంలో ప్రస్తుతం కూటమి పాలన సజావుగా సాగుతోందని అభివృద్ధి అన్ని వైపుల నుంచి కనిపిస్తోంది అని చంద్రబాబు చెప్పారు. అయితే వీటి నుంచి దుష్టులు ఏమారుస్తారని, అలాంటి వారి నుంచి అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరుతున్నాను అని బాబు చెప్పడం గమనార్హం. మరి దుష్టులు ఎవరు అన్నది ఆయన వివరించకపోయినా రాజకీయాల మీద అవగాహన ఉన్న వారికి కచ్చితంగా అర్థం అవుతుంది అని భావించాలి. రాజకీయ ప్రత్యర్థులను దృష్టిలో ఉంచుకునే ఆయన ఈ విధంగా పరోక్ష విమర్శలు చేశారు.

**పండుగలు అంటే భయం :** ఇక బాబు తన ప్రసంగంలో మరో మాట కూడా అన్నారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో పండుగలు చేసుకునేందుకే జనాలు భయపడ్డారు అని ఆయన విమర్శించారు. 2024కు ముందు ఐదేళ్లు ఎవరూ సంతోషంగా పండుగలు కూడా జరుపుకునే పరిస్థితి లేదని ఆయన గుర్తు చేశారు. కేవలం ఒకే ఒక వ్యక్తి కారణంగా ఎక్కడ చూసినా భయం, విధ్వంసం, దారుణాలు ఆనాడు ఏపీలో జరిగాయని పరోక్షంగా వైసీపీ మీద విమర్శలు చేశారు. అందుకే టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమిగా ఏర్పడిందని, ఏపీలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నామని బాబు చెప్పారు.

**తల్లీ చెల్లీ అంటూ :** ఇక బాబు స్పీచ్ లో తల్లీ చెల్లీ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వార్థంతో తల్లికి చెల్లెలికి ఆస్తులు ఇవ్వని కొందరు వ్యక్తులు కూడా ఉంటారని ఇండైరెక్ట్ గా బాబు పేల్చిన సెటైర్లు వైసీపీ అధినాయకత్వం మీదే అని అంటున్నారు. ఈ తీరుగా సమాజంలో కొందరు ఉండబట్టే మళ్లీ ఉమ్మడి కుటుంబాలు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆలోచన చేస్తున్నామని బాబు చెప్పారు. రాష్ట్రంలోని ప్రతీ వ్యక్తికి ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రత అందించాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా ఆయన వెల్లడించారు. భారతదేశం అంటే ఉమ్మడి కుటుంబాలు కలిసి ఉండే సంప్రదాయం ఉందని ఆయన గుర్తు చేశారు. ఇంట్లోని పెద్ద వాళ్లను కూడా జాగ్రత్తగా చూసుకునే విధానం మనదని బాబు అన్నారు. పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీతో మళ్లీ జనాభాను పెంచేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

**అందరివాడుగా ఉండాలనే :** తాను పనిచేసేది అయిదు కోట్ల మంది తెలుగు ప్రజల కోసమని, అందరి జీవన ప్రమాణాలు మెరుగు పర్చటం కోసమని బాబు చెప్పారు. అందరి కోసం అందరివాడు గా పనిచేస్తున్నాను అని బాబు స్పష్టం చేశారు. తానుఅందరి వాడిగా ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు. అంతే కాదు సమాజంలో అందరూ ఆనందంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. అందుకోసమే పేదల జీవన ప్రమాణాలు కూడా పెంచేలా పీ4 కార్యక్రమాన్ని తీసుకువచ్చామని ఆయన తెలిపారు సమాజంలో సంపన్నులైన 10 శాతం మంది ఉన్నారని అదే సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది ఉన్నారని, ధనవంతులు పేదలను ఆదుకునేలా పీ4 పేరుతో కార్యక్రమం చేపట్టామని బాబు చెప్పారు. ఈ విధంగా సమాజంలో అట్టడుగున ఉండిపోయిన పేదలకు చేయూతను ఇచ్చి పైకి తీసుకువచ్చేలా కార్యాచరణ చేపట్టామని ఆయన తెలిపారు.

**మూడు పుష్కరాలు ఎంతో గౌరవం :** ఇక ముఖ్యమంత్రిగా తాను ఉన్న సమయంలోనే వరసగా మూడు గోదావరి పుష్కరాలను చేపట్టడం ఎంతో పుణ్యమని బాబు చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు వస్తున్నాయని అలా మూడో సారి ఈ పుష్కరాలను నిర్వహించే గౌరవం తనకు దక్కిందని బాబు చెప్పుకొచారు. అలాగే ఆ తరువాత 2028లో కృష్ణా పుష్కరాలు కూడా వస్తున్నాయని వాటిని కూడా తాను రెండు సార్లు సీఎం గా ఉండగా నిర్వహించడం అదృష్టం అన్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




## ఆస్తిపై కన్నేశాడు.. అక్కను ముక్కలు చేశాడు

### బాటసింగారంలో మహిళ దారుణ హత్య ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి
### ప్రధాన నిందితుడితో సహా ముగ్గురి అరెస్టు




**అబ్దుల్లాపూర్‌మెట్, విశ్వం వాయిస్ న్యూస్ :** అండగా నిలవాల్సిన సోదరుడే ఆమె ఆస్తిపై కన్నేశాడు. దారుణంగా హత్య చేసి మృతదేహాన్ని ముక్కలు చేశాడు. పోలీసులు, స్థానికులు, మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ ప్రాంతానికి చెందిన లీలాదేవి(40) కుటుంబం కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి ఎల్బీనగర్ ప్రాంతంలో కిరాణా దుకాణం నిర్వహించేది. 2018లో లీలాదేవి భర్త మృతిచెందడంతో ఇద్దరు పిల్లల పూర్తి బాధ్యత ఆమెపై పడింది. ఈ క్రమంలో ఆమెకు సోదరుడి వరస అయ్యే పప్పురామ్ కుమావత్ అండగా నిలుస్తానంటూ ముందుకు వచ్చాడు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం ప్రాంతంలో ఆమెతో కలిసి పప్పురామ్ 120 గజాల ఇల్లు కొనుగోలు చేశాడు. దాన్ని పప్పురామ్ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. బాటసింగారం ప్రాంతంలో కిరాణా దుకాణం నిర్వహిస్తూ పప్పురామ్ కుటుంబంతో పాటు లీలాదేవి తన ఇద్దరు పిల్లల(బాలిక 13 ఏళ్లు, బాలుడు 11 ఏళ్లు)తో కలిసి ఉంటోంది. ఇటీవల లీలాదేవి.. పప్పురామ్‌ను ఇల్లు గురించి అడిగింది. దీంతో లీలాదేవి అడ్డు తొలగిస్తే ఇల్లుతోపాటు ఆమె ఆస్తి తనకే దక్కుతుందని పప్పురామ్ అదును కోసం ఎదురు చూశాడు. ఈ క్రమంలో గత నెల 28న పిల్లలు పాఠశాలకు వెళ్లిన సమయంలో పప్పురామ్ తన దుకాణంలో పనిచేసే రాజేశ్ కుమావత్, సునీల్‌కుమార్‌లతో కలిసి లీలాదేవిని దారుణంగా హత్య చేశాడు. మృతదేహాన్ని ఇంట్లోనే గుట్టుగా దాచాడు. పాఠశాల నుంచి వచ్చిన లీలాదేవి పిల్లలు తల్లి గురించి అడగ్గా ఎటో వెళ్లిందని నమ్మించాడు. అప్పటికే పథకం ప్రకారం ఆమెపై నిందలు వేసి బంధువులను సైతం నమ్మించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో నిందితులు మార్చి 2న లీలాదేవి మృతదేహాన్ని మజీద్‌పూర్ సమీపంలోని చెరువు ప్రాంతానికి తీసుకెళ్లి రెండు ముక్కలుగా కోసి నడుము పైభాగాన్ని తూము ముందు పడేశారు. మరో భాగాన్ని చెరువు ప్రాంతంలో వేశారు. లీలాదేవి కనిపించడం లేదంటూ ఈ నెల 8న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్‌లో పప్పురామ్ ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు పప్పురామ్, రాకేశ్ కుమావత్, సునీల్‌కుమార్‌లను బుధవారం అదుపులోకి తీసుకొని విచారించడంతో హత్య ఘటన వెలుగు చూసింది. నిందితులను ఘటనా స్థలానికి తీసుకెళ్లి మృతదేహాన్ని గుర్తించారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

## 78 డ్రమ్ముల్లో కుళ్లిపోయిన పచ్చళ్ల స్వాధీనం



**జియాగూడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కల్తీ పచ్చళ్ల గోడౌన్‌పై హైదరాబాద్ కుల్సుంపురా పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. రసాయనాల కోసం వినియోగించిన ప్లాస్టిక్ డ్రమ్ముల్లో పెద్దమొత్తంలో బూజుపట్టి ఉన్న పచ్చళ్ల నిల్వలను గుర్తించారు. 78 డ్రమ్ముల బూజుపట్టిన పచ్చళ్లు, ఒక డ్రమ్ము అల్లం వెల్లుల్లి పేస్ట్, తూకం మిషన్‌లను సీజ్ చేశారు. ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎన్.నర్సింహ (54), ఎన్.నరేశ్(45) సోదరులు. వీరిద్దరూ కలిసి జియాగూడ వెంకటేశ్వరనగర్‌లో గత కొంతకాలంగా పచ్చళ్ల తయారీ, విక్రయాల వ్యాపారం నిర్వహిస్తున్నారు. బుధవారం పోలీసులు సోదాలు నిర్వహించగా ఎలాంటి అనుమతులు లేకుండా అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో పచ్చళ్లు తయారు చేసి నిల్వ చేస్తున్నట్లు గుర్తించారు. కుళ్లిపోయిన కూరగాయలు, నాణ్యతలేని మసాలాలు, నూనెలు, ఇతర ముడిపదార్థాలను ఉపయోగిస్తూ పచ్చళ్లను తయారు చేస్తున్నట్లు తేలింది. వీరు స్థానిక దుకాణాలకు తక్కువ ధరకు విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు విచారణలో స్పష్టమైంది.

## పిడుగు పాటుకు యువరైతు మృతి



**ఆత్మకూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈదురుగాలులతో కూడిన వర్షానికి పొలంలో ఉన్న మిరప కుప్పలు తడిసిపోతాయని, వాటిపై ప్లాస్టిక్ కవరు కప్పేందుకు వెళ్లిన ఓ యువ రైతు పిడుగుపాటుకు బలయ్యారు. ఈ విషాద ఘటన వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మేడేపల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. స్థానిక యువరైతు గొల్ల రాములు(27) పొలంలో మిరపకాయలపై ప్లాస్టిక్ కవరు కప్పి ఇంటికి తిరిగి వస్తుండగా ఆయనపై పిడుగుపడింది. దీంతో అక్కడికక్కడే మరణించారు. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో గ్రామానికి చెందిన ఓ గొర్రెల కాపరి పొలంవైపు వెళ్తూ రాములును చూసి తండ్రి చిన్న వెంకటేశ్‌కు సమాచారమిచ్చారు. మృతునికి భార్య మంజుల, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## అదనపు కట్నం కోసం భార్య, మామ హత్య

### నిద్రిస్తుండగా కొట్టి, నిప్పంటించిన అల్లుడు!




**మడికొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** అదనపు కట్నం కోసం వేధిస్తూ.. చివరికి నిద్రిస్తున్న భార్య, మామపై అల్లుడు దాడిచేసి గాయపరిచి ఆపై డీజిల్ పోసి నిప్పంటించి హతమార్చిన ఘటన హనుమకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకొంది. మడికొండ సీఐ కిషన్ కథనం ప్రకారం.. కడిపికొండ రాజీవ్ గృహకల్ప సముదాయానికి చెందిన బాషబోయిన రాజశేఖర్(51)-శ్రీలత దంపతులకు రాజశ్రీ(24), తేజస్వి, మనోజ్ఞ సంతానం. పదేళ్ల క్రితం రాజశేఖర్ భార్య శ్రీలత అనారోగ్యంతో చనిపోగా ఆటో నడుపుతూ కుమార్తెలను చదివించి పెద్ద చేశారు. రాజశ్రీ, తేజస్వికి వివాహం కాగా మనోజ్ఞ నర్సింగ్ కోర్సు చదువుతూ వసతి గృహంలో ఉంటోంది. గీసుకొండ మండలం శాయంపేట హవేలికి చెందిన పోక్కుల ప్రవీణ్‌తో 2023లో రాజశ్రీకి వివాహం చేశారు. రూ.3 లక్షల కట్నం ఇచ్చారు. వీరికి జయాంశ్(18 నెలలు), జయశ్రీ(ఆరు నెలలు) జన్మించారు. ప్రవీణ్ తల్లిదండ్రులతో కలిసి హైదరాబాద్‌లో ఉంటూ ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. పాప పుట్టినప్పటి నుంచి అతడు అదనపు కట్నం తేవాలని భార్యను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేయడం ప్రారంభించాడు. జయశ్రీకి అన్నప్రాసన చేయించాలని నెల రోజుల క్రితం రాజశ్రీ పుట్టింటికి వచ్చారు. అన్నప్రాసన వేడుకకు బంధువులంతా హాజరై వెళ్లగా ప్రవీణ్ కడిపికొండలోనే భార్యతో కలిసి ఉంటున్నాడు. బుధవారం తెల్లవారుజామున 3.50గంటలకు ప్రవీణ్ సమీప బంధువైన లావణ్యకు ఫోన్ చేసి రాజశేఖర్, రాజశ్రీ నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకొన్నారని సమాచారం ఇచ్చాడు. లావణ్య ద్వారా సమాచారం అందుకున్న తేజస్వి.. భర్తతో కలిసి కడిపికొండ వచ్చి చూడగా ఇద్దరూ గుర్తు పట్టలేకుండా కాలిపోయి ఉన్నారు. దగ్గరికి వెళ్లి చూడగా మృతులిద్దరి తలలపై బలమైన గాయాలు కనిపించాయి. అక్కడే ఉన్న ప్రవీణ్‌ను ఏం జరిగిందని అడగ్గా సమాధానం చెప్పకుండా వెళ్లిపోయాడు. నిద్రపోతున్న రాజశేఖర్, రాజశ్రీపై ప్రవీణ్ ఆయుధంతో దాడి చేసి తర్వాత డీజిల్ పోసి తగులబెట్టాడని తేజస్వి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## పిడుగుపాటుతో ఒకరి మృతి

### కుమార్తె పుట్టినరోజు నాడే దుర్ఘటన

**తుళ్లూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కుమార్తె పుట్టినరోజు వేడుకకు ఆ తండ్రి ఇంటి వద్ద ఏర్పాట్లు చేశారు. స్కూల్‌కు వెళ్లిన చిన్నారిని ఓ గంట ముందే ఇంటికి తీసుకొచ్చి కేకు కోయించాలని వర్షంలోనే పాఠశాల వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో పిడుగుపాటుకు గురై ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన గుంటూరు జిల్లా తుళ్లూరులో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. రాజమహేంద్రవరం ప్రాంతానికి చెందిన శ్రీనివాసరావు(48) బీఎస్‌ఆర్ కంపెనీలో సర్వేయర్‌గా పనిచేస్తున్నారు. భార్య, కుమార్తెతో కలిసి దొండపాడులో నివసిస్తున్నారు. కుమార్తె ఓ ప్రైవేటు పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది. ఎప్పటిలాగే బుధవారం మధ్యాహ్నం స్కూల్‌కు వెళ్లింది. ఆమె పుట్టినరోజు కావడంతో త్వరగా ఇంటికి తీసుకొచ్చేందుకు శ్రీనివాసరావు బైక్‌పై స్కూల్ వద్దకు వెళ్లారు. ఆ సమయంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో వర్షం ప్రారంభమైంది. పాఠశాల ఆవరణలో నడుచుకుంటూ వెళ్తుండగా.. అతి సమీపంలో పిడుగుపడింది. ఆ ధాటికి ఆయన కుప్పకూలిపోయారు. పాఠశాల సిబ్బంది ఆయన్ను ఆసుపత్రికి తరలించినా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

## పెంపుడు పిల్లి మృతి.. మనస్తాపంతో యువతి ఆత్మహత్య

**బాలాపూర్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇంట్లో పెంచుకున్న పిల్లి మృతి చెందడంతో మనస్తాపం చెందిన ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలోని బడంగ్‌పేట ప్రాంతంలో నివాసం ఉంటున్న ఓ యువతి (20) డిగ్రీ చదువుతోంది. కొన్ని నెలలుగా ఇంట్లో పిల్లిని పెంచుకుంటోంది. బుధవారం అది మృతి చెందడంతో మనస్తాపానికి గురైన ఆమె.. ఇంట్లో క్రిమిసంహారక మందు తాగింది. కొద్దిసేపటికి తల్లి చూసి వెంటనే ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

# చరిత్రలో భారీ పతనం.. బంగారంపై రూ.50 వేలు.. వెండిపై రూ.2 లక్షలు తగ్గింపు..!







మహిళలకు అది అసలైన పండగ అని చెప్పవచ్చు. ఎందుకంటే రోజు రోజుకు బంగారం, వెండి ధరలు చరిత్రలో రికార్డు స్థాయిలో తగ్గుముఖం పడుతున్నాయి. ఇప్పట్లో కొనేటట్లు లేదు అన్న రీతిలో వెళ్లిన బంగారం, వెండి ధరలు.. ఇప్పుడు సామాన్యుడు సైతం కొనేందుకు ముందుకు వచ్చేలా ధరలు దిగి వస్తున్నాయి.. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఈరోజు వెండి ధర భారీగా పడిపోయింది. గురువారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో వెండి ధర తీవ్రంగా పడిపోయింది. సాయంత్రం 6.15 గంటలకు వెండి 12 శాతం క్షీణించి లోయర్ సర్క్యూట్‌లోకి ప్రవేశించింది. అంటే ఒక్కసారిగా వెండి ధర రూ. 29,000 మేర తగ్గిపోయింది. ఈ తాజా పతనం తర్వాత వెండి తన ఆల్-టైమ్ గరిష్ట స్థాయి నుండి రూ. 2 లక్షలకు పైగా పడిపోయింది. మరోవైపు, బంగారం కూడా పట్టు కోల్పోయింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో బంగారం ధర ఆరు శాతం పడిపోయింది. దీని కారణంగా బంగారం ధర రూ. 9,000 మేర తగ్గింది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ పాలసీ రేటును స్థిరంగా ఉంచడంతో పాటు యుద్ధ పరిస్థితుల కారణంగా ఏర్పడిన బలమైన అమ్మకాల ఒత్తిడి వల్ల బంగారం, వెండి ధరలు భారీగా పడిపోయాయి. వారంలోని నాలుగో పనిదినమైన గురువారం నాడు మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ మార్కెట్ తెరుచుకోగానే, బుధవారం నాటి ముగింపు ధర రూ. 2,48,194 నుంచి వెండి ఫ్యూచర్స్ ధర పడిపోయింది. ఈ వార్త రాసే సమయానికి వెండి ధర 12 శాతం తగ్గి కిలోకు రూ. 2,18,411 కి చేరింది. ఫలితంగా ఒక కిలో వెండి ధర రూ. 29,700 మేర తగ్గింది. ఇప్పటివరకు వెండి అత్యధిక ధర జనవరి 29న కిలోకు రూ. 4,20,048గా నమోదైంది. ఈ ధర ఇప్పటివరకు గణనీయంగా పడిపోయింది. ఈ ఇటీవలి తగ్గుదల దృష్ట్యా, అత్యధిక ధరతో పోలిస్తే వెండి ఇప్పుడు కిలోకు రూ. 2 లక్షల మేర చౌకగా మారింది.

**వెండిలో భారీ పతనం**

వెండితో పాటు, బంగారం ధరలు కూడా తీవ్రంగా పడిపోతున్నాయి. బుధవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ. 1,53,025 వద్ద ముగిసింది. అయితే, గురువారం ఇది 6% తగ్గి రూ. 1,43,844కు పడిపోయింది. అంటే, 10 గ్రాముల 24-క్యారెట్ బంగారం ధర రూ. 9,000 మేర తగ్గిందని అర్థం. అంతేకాకుండా, ఇప్పటివరకు బంగారం అత్యధిక ధర అయిన రూ. 1,93,096తో పోలిస్తే ఇది రూ. 50,000 తక్కువ ధరకు ట్రేడ్ అవుతోంది. దీనితో పోలిస్తే గోల్డ్ ఫ్యూచర్స్ ధరలు ప్రస్తుతం రూ. 50,000 తక్కువ ధరకు ట్రేడ్ అవుతున్నాయి.

**బంగారం, వెండి ధరలు తగ్గడానికి గల కారణాలు:**

మధ్యప్రాచ్యంలోని సంఘర్షణ కారణంగా తలెత్తిన ప్రపంచ ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయని, ఆర్థిక దృక్పథం నిరాశాజనకంగా కనిపిస్తోందని పేర్కొంటూ, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచాలని నిర్ణయించింది. ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ తీసుకున్న ఈ వైఖరి బంగారం, వెండి ధరలపైనా ఒత్తిడిని పెంచింది. హోర్ముజ్ జలసంధి దిగ్బంధనానికి గురయ్యే అవకాశం, గల్ఫ్ దేశాల్లోని చమురు, గ్యాస్ ప్రాజెక్టులపై దాడులు జరగడం వల్ల ముడి చమురు ధర వేగంగా పెరిగింది. ఈ పరిస్థితి ప్రపంచ ద్రవ్యోల్బణం ఛాయలను సృష్టించింది. అంతేకాకుండా పెట్టుబడిదారులు ఇప్పుడు 'సురక్షిత కరెన్సీ'గా పరిగణించబడే అమెరికన్ డాలర్ వైపు మళ్లుతున్నారు. ఇటీవలి రోజుల్లో డాలర్ విలువ గణనీయంగా పెరిగింది. బంగారం, వెండి ధరలలో ఈ తగ్గుదలకు ప్రధానంగా అధిక విధాన వడ్డీ రేట్లు, అమెరికన్ డాలర్ బలం పెరగడమే కారణమని భావిస్తున్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...


కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం, 20 మార్చి 2026
www.viswam voice.com



### అమలాపురం వెంకన్న సాక్షిగా...

# ప్రసాదానికి 'గ్యాస్' సెగ!

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

ఉగాది పర్వదినం అంటే భక్తుల కోసం ఆలయాల్లో ప్రత్యేక వాతావరణం, నోరూరించే తీపి ప్రసాదాలు, సందడి అన్నీ కలిసి ఒక ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతాయి. అయితే ఈసారి అమలాపురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మాత్రం ఆశ్చర్యకర పరిస్థితి నెలకొంది. అన్ని ఏర్పాట్లు ఉన్నప్పటికీ భక్తులకు ప్రసాదం అందించలేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రతి ఏడాది ఉగాది సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా తయారు చేసే తీపి ప్రసాదం కోసం భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఇందుకోసం కావాల్సిన నిత్యావసర పదార్థాలు, దాతల సహకారం అన్నీ సిద్ధంగా ఉన్నాయని దేవస్థానం వర్గాలు చెబుతున్నాయి. కానీ చివరి నిమిషంలో 'గ్యాస్ సిలిండర్ అందుబాటులో లేకపోవడం' కారణంగా వంట ప్రక్రియ నిలిచిపోయిందని తెలిపారు. ఈ కారణం వినగానే భక్తులు, స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కోనసీమ జిల్లాలోని ఇతర ప్రధాన ఆలయాల్లో ఉగాది సందర్భంగా ప్రసాదాల పంపిణీ ఎప్పటిలాగే



ఘనంగా జరుగుతుండగా, అమలాపురంలో మాత్రమే గ్యాస్ కొరత తలెత్తడం అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సరఫరా సమృద్ధిగా ఉందని అధికారులు చెబుతున్న నేపథ్యంలో, దేవస్థానం వద్ద సిలిండర్ అందుబాటులో లేకపోవడం ఎలా జరిగిందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. భక్తులు దేవుడిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అయితే ప్రసాదం అందకపోవడంతో కొంత నిరాశకు గురయ్యారు. "ప్రతి సంవత్సరం ఇక్కడి ప్రసాదం కోసం ఎదురుచూస్తాం. ఈసారి మాత్రం అలాంటి ఏర్పాట్లు లేకపోవడం బాధాకరం" అని పలువురు భక్తులు తెలిపారు. ఈ ఘటనపై స్థానికంగా చర్చలు జోరుగా సాగుతున్నాయి. నిజంగా గ్యాస్ కొరతే కారణమా? లేక దేవస్థానం నిర్వహణలో లోపాల వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అవసరమైన ప్రణాళిక, సమన్వయం ఉంటే ఇలాంటి సమస్యలు తలెత్తవని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి ఉగాది రోజున భక్తులకు ఆనందం పంచాల్సిన ప్రసాదం, ఈసారి మాత్రం 'గ్యాస్' సమస్యతో ఆగిపోవడం విచారకరం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దేవస్థానం అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

### సత్తెమ్మ తల్లిని దర్శించుకున్న

# జక్కంపూడి కుటుంబ సభ్యులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం స్థానిక నారాయణపురంలో ఘనంగా సత్తెమ్మతల్లి ఉగాది ఉత్సవాలను కమిటీ పెద్దలు ఘనంగా నిర్వహించారు. సత్తెమ్మతల్లిని దర్శించుకుని మొక్కులను జక్కంపూడి కుటుంబ సభ్యులు చెల్లించారు. అమ్మవారి గరగలను, ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలతో జక్కంపూడి రాజా దంపతులు ఊరేగించారు. జక్కంపూడి రాజా మాట్లాడుతూ,సత్తెమ్మతల్లి తమ కుటుంబం ఇలవేల్పుగా తెలిపిన జక్కంపూడి కుటుంబం అమ్మవారి ఉగాది ఉత్సవాలు నిర్వహణ చేయటం మా జక్కంపూడి కుటుంబానికి పూర్వ సుకృతంగా భావిస్తున్నాం అని అన్నారు.

# జట్ల లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు

- లేబర్ కోడ్స్ ఎత్తేవేస్తేనే కార్మికులకు నిజమైన సంతోషం
- తాటిపాక మధు, కె.రాంబాబు వ్యాఖ్యలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ది రాజమండ్రి జట్ల లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సరము ఉగాది పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జట్ల లేబర్ యూనియన్ నాయకత్వానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కె రాంబాబు మాట్లాడుతూ ఈ షడ్రుచుల పండుగ ప్రతి ఒక్కరికి ఆశలను ఆనందాలను పంచాలని జట్ల సంఘం మనస్ఫూర్తిగా కోరుకుంటుందని రాంబాబు అన్నారు కార్మికులకు నిజమైన ఉగాది పండుగ మోదీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ ఎత్తివేసినప్పుడే దక్కుతుందని వారు పేర్కొన్నారు. ఈ పండుగలో జట్ల సంఘం ప్రధాన కార్యదర్శి సప్ప రమణ, సీపీఐ ఏఐటీయూసీ కార్మిక నేత నల్ల రామారావు, అధికారబడి పి.దేముడు బాబు, అప్పల్ నాయుడు, రెడ్డి వెంకటరావు, దుర్గాప్రసాద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలి

- వైఎస్ఆర్సీపీ సిటీ కార్యాలయంలో ఉగాది పండుగ వేడుకల్లో మార్గాని కుటుంబం
- కొన్ని వార్డ్ కార్యకర్తలకు మొదటి విడత భీమాపత్రాలు అందజేత





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి సిటీ పార్టీ కార్యాలయం నందు ఉగాది పురస్కరించుకుని వేడుకలు మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ కుటుంబం సమక్షంలో పూజలు నిర్వహించారు. శ్రీపరాభవ నామ సంవత్సరం ఉగాది వేడుకలు పార్టీ కార్యాలయంలో తమ కుటుంబ సభ్యులతో నిర్వహించిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, వైఎస్ఆర్సీపీ సి.ఈ.సి సభ్యులు, మాజీ రుడా చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు, పార్టీ శ్రేణులు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత లక్షివారపు పేట, పార్టీ నాయకులు మహాలక్ష్మి వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో సోమాలమ్మ అమ్మ వారి జాతరలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. పండితులు విశ్వనాథ శాస్త్రి ఆధ్వర్యం లో పూజా కార్యక్రమం, పంచాంగ శ్రవణము నిర్వహించారు. భరత్ మాట్లాడుతూ శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగ ఆంధ్ర రాష్ట్ర ప్రజల వారి కుటుంబాలు, అలాగే ప్రత్యేకముగా రాజమండ్రి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధిని ప్రసాదించాలని ప్రజలకు మంచి చేయాలని సూపర్ సిక్స్ అమలు చేయాలని కోరారు. గత కొన్ని నెలలుగా అనేక సంఘటనలు లడ్డు కల్తీ, పాల కల్తీ, విచ్చలవిడి మద్యం మాఫియా, అక్రమ కట్టడాలు, ఇలా చెప్పుకుంటే పోతే అంతా ప్రజాకంటక పాలన అని భరత్ అన్నారు. అలాగే కొత్త తెలుగు సంవత్సరాది రోజున కార్యకర్తలకు తొలి విడతగా భిమా పత్రాలను భరత్ అందజేసారు.

త్వరలో అందరికీ ఈ బీమా పత్రాలు అందచేసే కార్యక్రమం జరుగుతున్నది అని తెలిపారు.పూజ కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణ మార్గాని భరత్ చేశారు.

### ఆలమూరు జనార్ధన స్వామి ఆలయంలో

# పంచాంగ శ్రవణ కార్యక్రమం



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** నవ జనార్ధన ఆలయాల్లో ప్రాముఖ్యత కలిగిన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి ఆలయంలో గురువారం ఉగాది మహా పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దేవస్థానం వారు ప్రచురించిన పంచాంగాలను ఆలయ చైర్మన్ భైరిశెట్టి రాంబాబు, ఈవో నరేంద్ర కుమార్ లు ఆవిష్కరించారు. అనంతరం ప్రముఖ పండితులు ద్విభాష్యం రవి శర్మ పంచాంగ శ్రవణం చేసి సంవత్సర,ద్వాదశ రాశుల ఫలితాలను విశ్లేషించారు. అనంతరం ఆలయ చైర్మన్ భైరిశెట్టి రాంబాబు,అర్చకులు ఖండవిల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవానాచార్యులతో కల్సి పంచాంగ శ్రవణ కర్త ద్విభాష్యం రవిశర్మ, ప్రముఖ శైవాగమ పండితులు, టీటీడీ వార్షిక సత్కార గ్రహీత కాళ్ళకూరి సూరి పండులను దుస్సాలువా కప్పి సత్కరించారు. జనార్ధన స్వామి వారి అనుగ్రహంతో పరాభవనామ సంవత్సరంలో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు

# జూన్ 1 నుంచే ఇంటర్ తరగతులు ప్రారంభం..

## వేసవి సెలవులు ఎప్పట్నుంచంటే..?

రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సంగతి తెలిసిందే. మార్చి 24వ తేదీతో ఈ పరీక్షలు ముగియనున్నాయి. ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు పరీక్షలు ముగిసిన అనంతరం సెకండ్ ఇయర్ తరగతులు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మొదలవ్వనున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సంగతి తెలిసిందే. మార్చి 24వ తేదీతో ఈ పరీక్షలు ముగియనున్నాయి. ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు పరీక్షలు ముగిసిన అనంతరం సెకండ్ ఇయర్ తరగతులు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మొదలవ్వనున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జూనియర్ కాలేజీలు పునఃప్రారంభం కానున్నాయి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు రాసి రెండో ఏడాదిలోకి అడుగుపెట్టే విద్యార్థులకు ఏప్రిల్ 1 నుంచి 23వ తేదీ వరకు సెకండ్ ఇయర్ తరగతులు నిర్వహిస్తారు. అనంతరం ఇంటర్ విద్యార్థులతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు మొదలవనున్నాయి. అయితే ఇంటర్ విద్యార్థులకు మాత్రం ఏప్రిల్ 24 నుంచి మే 31 వరకు వేసవి సెలవులు ఉంటాయి. ఈ మేరకు పబ్లిక్ పరీక్షల తర్వాత ఏప్రిల్‌లో తరగతులు నిర్వహించి, ఆ తర్వాత వేసవి సెలవులు ఇచ్చేలా విద్యా ప్రణాళిక రూపొందించారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2025-26 విద్యాసంవత్సరం నుంచి ఇంటర్మీడియట్‌లో ఎన్‌సీఈఆర్టీ సిలబస్ సీబీఎస్ఈ విధానాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దీంతో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అకడమిక్ కేలండర్‌ను కూడా ఇంటర్మీడియట్ విద్యా మండలి తాజాగా విడుదల చేసింది. ఈ విద్యా సంవత్సరం మొత్తం 232 రోజులు పని చేయనున్నాయి. వేసవి సెలవుల అనంతరం జూన్ 1వ తేదీ నుంచి జూనియర్ కాలేజీలు పునఃప్రారంభం అవుతాయి.

**ఏపీ ఇంటర్ 2026-27 అకడమిక్ క్యాలెండర్ ఇదే..**

ఇంటర్ త్రైమాసిక పరీక్షలు: అక్టోబరు 5 నుంచి 9 వరకు



దసరా సెలవులు: అక్టోబరు 10 నుంచి 20 వరకు
హాఫ్ ఇయర్ పరీక్షలు: నవంబరు 25 నుంచి 30 వరకు
సంక్రాంతి సెలవులు: జనవరి 9 నుంచి 17 వరకు
ప్రీఫైనల్ పరీక్షలు: జనవరి 19 నుంచి 23 వరకు
ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు: ఫిబ్రవరిలో
ఇంటర్ థియరీ పబ్లిక్ పరీక్షలు: ఫిబ్రవరి/మార్చి
2026-27 చివరి వర్కింగ్ డే: మార్చి 18, 2026

మా 'విశ్వం వాయిస్' వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి!
నిజాయితీ గల వార్తలు.. నిరంతర అప్‌డేట్స్!
- బ్రేకింగ్ న్యూస్ అప్‌డేట్స్
- రోజువారీ తెలుగు దినపత్రిక PDF
- అంతర్జాతీయ, జాతీయ వార్తలు
- విశ్లేషణాత్మక కథనాలు

VISWAM VOICE BREAKING NEWS
WhatsApp channel
మీ ఫోన్ కెమెరాతో స్కాన్ చేసి గ్రూపులో చేరండి
JOIN NOW
లింక్ ద్వారా కూడా జాయిన్ అవ్వండి:
https://whatsapp.com/channel/0029Va7zLL1E50Uhr9gpAR1E
మాతో పాటు మరిన్ని వార్తలు మరియు తాజా అప్‌డేట్స్ తెలుసుకోండి.

విశ్వం వాయిస్ — VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

శుక్రవారం, 20 మార్చి 2026
www.viswamvoice.com





# అమలాపురం కలెక్టరేట్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

## కొత్త ఆశలు, సంకల్పాలకు నాంది

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

భారతీయ సంస్కృతిలో నూతన సంవత్సరానికి ప్రతీకగా భావించే ఉగాది పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, సంకల్పాలకు నాంది పలుకుతుందని సమగ్ర శిక్ష ఏపీసీ మరియు ఆర్డీవో జి. మమ్మీ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను వేద పఠనం, పంచాంగ శ్రవణం, వేదపండితుల సన్మాన కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సంఖ్యాశాస్త్ర ప్రకారం ఈ సంవత్సరానికి సంబంధించిన విశేషాలను వివరించారు. శ్రమకు తగిన ఫలితాలు, ఆత్మవిశ్వాసం, అభివృద్ధి, కొత్త అవకాశాలను సూచించే సంవత్సరం ఇదని తెలిపారు. ముఖ్యంగా విద్య, వ్యాపారం, ఉద్యోగ రంగాల్లో ఉన్నవారికి అనుకూల మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ సంవత్సరం ఆధ్యాత్మికత పట్ల ప్రజల్లో ఆసక్తి పెరిగి, దేవాలయ దర్శనాలు, పూజలు, ధార్మిక కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడే సూచనలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. దేవుని అనుగ్రహంతో కుటుంబ సౌఖ్యం, ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధి పరంగా



అనేక మందికి శుభప్రదమైన కాలంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. సమాజంలో ఐక్యత, శాంతి, అభివృద్ధి పెంపొందాలని ఆకాంక్షించారు. పరాభవ నామ సంవత్సరం పేరు వినగానే కొందరికి భయం కలుగుతుందని, అయితే ఇది మనలోని అజ్ఞానం, అహంకారం, బలహీనతలను జయించి ఉన్నత స్థితికి ఎదగాలని సూచించే సంవత్సరం అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, ఆరోగ్యం, విద్య రంగాల్లో పురోగతి సాధించి, అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కలెక్టరేట్ పరిపాలనాధికారి కే.కాశీ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా ప్రజలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తేనే ఈ సంవత్సరం విజయవంతమవుతుందని అన్నారు. శాంతి, సౌభ్రాతృత్వ భావాలతో కొత్త సంవత్సరాన్ని స్వాగతిద్దామని సూచించారు. ఉగాది పండుగకు తెలుగు సంప్రదాయంలో ప్రత్యేక స్థానం ఉందని, ఇది కేవలం కాల మార్పు కాకుండా జీవితంలో కొత్త ఆశలకు నాంది అని తెలిపారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు జీవితంలోని సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలని సూచిస్తాయని చెప్పారు. గత ఏడాది ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ జిల్లా యంత్రాంగం, ప్రజల సహకారంతో సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లగలిగామని తెలిపారు. ఈ ఏడాది రైతులు సమృద్ధిగా పంటలు పండించాలని, వారికి అవసరమైన సౌకర్యాలు అందించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, ప్రతి పేదవారికి మెరుగైన వైద్యం అందించడం ప్రాధాన్యతగా ఉండాలని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ వి. సత్యనారాయణ మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యాన్ని నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఉత్సాహంగా ఉగాది వేడుకలు జరుపుకోవాలని కోరారు. చివరగా జిల్లా స్థాయి అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. దుర్గారావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కేశవవర్మ, జిల్లా ఖజానా అధికారి రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా 'పరాభవ నామ సంవత్సర' ఉగాది పంచాంగ శ్రవణం

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల శెట్టిబలిజ,యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘన వేడుకలు ముఖ్య అతిథులుగా హాజరై పంచాంగాలను అందజేసిన రెడ్డి సుబ్రహ్మణ్యం,అనంత కుమారి దంపతులు కొత్తపేటలోని ఆర్ ఎస్ బి సి కన్వెన్షన్ హాల్‌లో మండల శెట్టిబలిజ సంఘం మరియు యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'పరాభవ నామ సంవత్సర' ఉగాది వేడుకలు,పంచాంగ శ్రవణం కార్యక్రమం అత్యంత వైభవంగా,భక్తి శ్రద్ధలతో జరిగింది. వేదికను పూలతో, తోరణాలతో అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. సంఘ సభ్యులు, యువకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ పొలిట్ బ్యూరో




సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం,ఏపీ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి దంపతులు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉగాది అనేది తెలుగు వారి జీవన విధానంలో ఒక కొత్త ఆరంభానికి ప్రతీక అని పేర్కొన్నారు. "ఉగాది అంటే యుగాది, అంటే కొత్త యుగానికి శ్రీకారం చుట్టే రోజు. ఈ రోజు మనందరం మంచి సంకల్పాలతో ముందుకు సాగాలి. సమాజంలో ఐక్యత, సేవాభావం పెంపొందించుకోవాలి" అని అన్నారు. మండల శెట్టిబలిజ సంఘం మరియు యువజన సంఘం కలిసి ఈ వేడుకలను నిర్వహించడం ఆనందకరమని, ఇటువంటి కార్యక్రమాలు సామాజిక బంధాలను మరింత బలపరుస్తాయని అభిప్రాయపడ్డారు. అనంతరం రెడ్డి సుబ్రహ్మణ్యం,అనంత కుమారి దంపతులు పంచాంగ శ్రవణం కు హాజరైన ప్రతి ఒక్కరికి పంచాంగాలను స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మొత్తం కార్యక్రమం ఆధ్యాత్మిక ఉత్సాహంతో, సాంప్రదాయ వైభవంతో సాగి హాజరైన వారందరికీ ఒక ప్రత్యేక అనుభూతిని అందించింది.

# స్నేహం, సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్

## రంజాన్ తోఫా, చీరలు పంపిణీ చేసిన మంత్రి సుభాష్ - వెలంపాలెం మసీదులో "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" సేవా కార్యక్రమం



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో "రంజాన్ తోఫా" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రామచంద్రపురం నియోజకవర్గం ద్రాక్షారామం శివారు వెలంపాలెం మసీదులో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 170 మంది ముస్లిం సోదర సోదరీమణులకు నిత్యావసర సరుకులతో కూడిన రంజాన్ తోఫా అందజేశారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం, నియమం, దానం వంటి గొప్ప విలువలను బోధించే పవిత్ర కాలమని పేర్కొన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం పెంపొందించడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అవసరమైన వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, పండుగల సమయంలో పేదలకు అండగా నిలవడం తమ ధ్యేయమని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ముస్లిం సోదరులకు పండుగ సంతోషాన్ని పంచడంతో పాటు సామాజిక ఐక్యతకు నూతన దిశను చూపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎన్నారై స్వామి ( జనసేన) కంచుమర్తి బాబురావు, టేకుమూడి సత్యనారాయణ, మసీదు అధ్యక్షులు సయ్యద్ ఫాజిల్,



సెక్రటరీ షేక్ బాబూలాల్, మసీద్ హాజ్ రాత్ షేక్ గుల్ఫారాజ్ ఆలం శిబాజీయా, మసీదు కమిటీ సభ్యులు షేక్ జమాల్ హుస్సేన్, అబ్దుల్ కరీం రబ్బాని, సయ్యద్ సిద్ధిక్యూ, షేక్ మొహిద్దిన్, ఇతర ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. మసీదుకు విచ్చేసిన మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ లను ముస్లిం పెద్దలు ఘనంగా ఆహ్వానించి సత్కరించారు.

# మంత్రి వాసంశెట్టి సుభాష్ ఔదార్యం

## క్యాన్సర్ బాధితుడికి రూ.10 వేలు ఆర్థిక సహాయం

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలోని 13వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బండారు సత్యనారాయణ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. స్థానిక కూటమి పార్టీ నాయకుల ద్వారా సత్యనారాయణ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న మంత్రి,



వైద్యం, మందుల ఖర్చుల కోసం రూ.10,000 చెక్కు రూపంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ బాధితునికి ధైర్యం చెబుతూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి క్లిష్ట సమయంలో పార్టీ కార్యకర్తలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. మంత్రి సుభాష్ చూపిన మానవత్వానికి సత్యనారాయణతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైన సమయంలో సహాయం అందించడం ద్వారా నిజమైన ప్రజా నాయకుడిగా మంత్రి మరోసారి నిలిచారని స్థానిక నాయకులు, ప్రజలు ప్రశంసించారు.

### చింతలూరు నూకాలమ్మను

# దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఆరాధ్య దైవమైన చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారిని ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం స్థానిక కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు దేవస్థానం పాలకమండలి చైర్మన్ వీరి అప్పారావు, ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి ఆలయ సాంప్రదాయాలతో సాదర స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బండారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చల్లని తల్లి, చంటి పిల్లల సంరక్షిణి చింతలూరు నూకాలమ్మ జాతర గోదావరి జలాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే ఆనందరావు చేతుల మీదుగా

# కళ్యాణ మహోత్సవాల గోడపత్రిక విడుదల

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాల సందర్భంగా విడుదల చేసిన గోడపత్రికను గురువారం స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించే పవిత్రమైన కార్యక్రమమని, ఈ ఉత్సవాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. గోడపత్రిక ఆవిష్కరణ అనంతరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందరావు కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. పండితులు చదివిన పంచాంగ శ్రవణం ద్వారా నూతన సంవత్సర ఫలితాలు, గ్రహగతులు, శుభముహూర్తాల గురించి వివరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శాంతి, సౌఖ్యం, సుభిక్షం కలగాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, దేవస్థానం చైర్మన్ కంచిపల్లి అబ్బులు, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం ఈవో పీవీవీ సత్యకుమార్ మరియు ఇతర ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమం భక్తి భావంతో, సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించబడుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది.



# తాళ్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పరాభవ ఉగాది సందర్భంగా కమ్మిరెడ్డి పాలెం గ్రామదేవత తాళ్లమ్మ అమ్మవారిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు.ఆలయ అధికారులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే తాళ్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు మనందరిపై ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

### తాళ్లమ్మ తల్లి పూజలు, మొక్కుబడులు

# చెల్లించుకున్న బండారు సంజీవ్

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పలివెల తాళ్లమ్మ తల్లి దర్శించిన బండారు సంజీవ్ కొత్తపేట నియోజకవర్గంలో అభిమానులు, కార్యకర్తల అండదండలే బండారు కుటుంబాన్ని దశాబ్దాలుగా ముందుకు నడిపిస్తున్నాయని యువ నాయకుడు బండారు సంజీవ్ తెలిపారు. కొత్తపేట మండలం పలివెల గ్రామానికి చెందిన అభిమాని పేరాబత్తుల కన్న,బండారు సత్యానందరావు ఎమ్మెల్యేగా గెలుపొందాలని మొక్కుకున్న నేపథ్యంలో, వారి ఆహ్వానం మేరకు బండారు సంజీవ్ ఈరోజు పలివెల తాళ్లమ్మతల్లి



అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం పేరాబత్తుల కన్న కుటుంబ సభ్యులను కలిసి వారి అభిమానం, విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ, ప్రజల ప్రేమాభిమానాలు, ఆశీస్సులే తమకు బలమని, వాటిని నిలబెట్టే విధంగా ప్రజాసేవలో మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు.

# పరాభవ ఉగాది ప్రజలందరికీ మేలు చేకూర్చాలి : ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు సంస్కృతికి ప్రతీక ఉగాది కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. పరాభవ నామ ఉగాది సంవత్సరం తెలుగు ప్రజలు మరీ ముఖ్యంగా కొత్తపేట నియోజకవర్గ ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు ఆనందాలు నింపాలని కొత్తపేట ఎమ్మెల్యే ఆకాంక్ష వ్యక్తం చేశారు.కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో తెలగా అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకల్లో పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సంస్కృతికి ప్రతీక ఉగాది అని, వసంత మాసం లో వచ్చే ఈ పండుగకు ప్రకృతి అంతా శోభాయమానంగా ఉంటుందన్నారు. ఈ సంవత్సరంలో అందరికీ మేలు జరగాలని అన్నారు.

### విజయ కాసులమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న

# రాష్ట్ర మాజీ మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు

**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం నియోజకవర్గం, కాట్రేనికోన మండలం, చిర్రయానం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ విజయ కాసులమ్మ అమ్మవారిని రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు





అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం చిర్రయానం గ్రామస్తులు భక్తులు మరియు గ్రామ పెద్దలు భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాని చిర్రయానం మాజీ సర్పంచ్ అంగని నరసింహమూర్తి నాగలక్ష్మి దంపతులు మరియు కాశిరాజు, అన్నవరం, ఓలేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లాలోకి పులి రీ ఎంట్రీ...!

## వెళ్లిన దారిలోనే మళ్లీ వెనక్కి వచ్చిన పులి రాజా - రాజవొమ్మంగి మండలం ఉర్లాకులపాడులో సంచారం - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా జాయింట్ కలెక్టర్

**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రజలను గత కొన్ని రోజులుగా హడలెత్తిస్తూ వచ్చిన పులి ఇప్పుడు తాజాగా తన దిశను మార్చుకుని పోలవరం జిల్లాలోకి ప్రవేశించింది. ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం బాపన్నదొర కొండల మీదుగా ప్రయాణించిన పులి, రాజవొమ్మంగి మండలం ఉర్లాకులపాడు ప్రాంతానికి ఉదయం చేరుకున్నట్లు అటవీశాఖ అధికారులు ధృవీకరించారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, పులి వెళ్లిన దారిలోనే మళ్లీ వెనక్కి వచ్చినట్లు పాద ముద్రల ద్వారా గుర్తించారు. పులి కదలికలను నిశితంగా పర్యవేక్షించేందుకు పోలవరం డీఎఫ్‌వో శివకుమార్ నేతృత్వంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పులిని ట్రాక్ చేయడంలో ఆరితేరిన హనుమాన్ బృందాలు రంగంలోకి దిగాయి. ఆధునిక సాంకేతికతతో పాటు పులి పాద ముద్రల ఆధారంగా అది ఏ దిశగా వెళ్తోందో ఈ బృందాలు నిరంతరం గాలిస్తున్నాయి. పులి సంచారం నేపథ్యంలో రాజవొమ్మంగి, అడ్డతీగల మండలాల్లోని పలు గ్రామాల ప్రజలను అటవీశాఖ హెచ్చరించింది. మరి ముఖ్యంగా ఉర్లాకులపాడు, కోసూరివారి వీధి, జి.శరభవరం, వెంకట్ నగర్, మద్దిబందల, లోతావారి వీధి, చికిలింత, దుర్గానగర్, పెద గర్రంగి, చిన గర్రంగి, చెరువుకొమ్ముపాలెం, సంజీవ్‌నగర్, బోర్నగూడెం, కొట్టంపాలెం, మిరియాల వారి వీధి, గవరయ్యపేట గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయాల్లో బయటకు రావొద్దని, పశువుల కాపరులు అడవి ప్రాంతానికి వెళ్లవద్దని అధికారులు సూచించారు. పులి భయంతో ప్రజలు ఆందోళన చెందవద్దని, అయితే అప్రమత్తత తప్పనిసరని అధికారులు కోరుతున్నారు. పులి ఎక్కడైనా కనిపిస్తే వెంటనే అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించాలని, స్వయంగా దానిని పట్టుకోవడానికి ప్రయత్నించి ప్రాణాపాయం కొనితెచ్చుకోవద్దని హెచ్చరించారు.







**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా జాయింట్ కలెక్టర్**

రంపచోడవరం మండలానికి సరిహద్దు గ్రామాల్లో పులి సంచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో గురువారం స్మరణ్ రాజ్ స్థానిక విలేకర్లతో మాట్లాడారు. రంపచోడవరం డివిజన్ పరిధిలో కొన్ని ప్రాంతాలలో పులి సంచారాన్ని గుర్తించారని, అలాగే పులి కదలికలను అటవీ శాఖ అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజల భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలనూ చేపట్టడు తున్నారు అన్నారు. పులి సంచారం ప్రక్రియ దాని సహజ ప్రవర్తనలో భాగమేనని, కాబట్టి భయభ్రాంతులకు గురికాకుండా జాగ్రత్తలు పాటించడం, సహకారం అందించడం అత్యంత అవసరమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయంలో అటవీ ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లవద్దని సూచించారు. పులిని దగ్గరగా చూడడం, వెంట పడడం, ఫోటోలు, వీడియోలు తీయవద్దని, అదేవిధంగా పశువులను రాత్రి సమయంలో సురక్షితంగా ఉండే విధంగా పశువుల రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. అడవి ప్రాంతాల్లో పిల్లలు, వృద్ధులు ఒంటరిగా తిరగకుండా జాగ్రత్త ఉండాలని హెచ్చరించారు. పులి కనిపించిన వెంటనే సమీప అటవీశాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక అధికార్లకు తక్షణమే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ ప్రాంతంలోని పోలీసు శాఖ, అటవీ శాఖ అధికారులు సిబ్బంది కలిసి పులి సంచారంపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ ప్రాంతంలోని ప్రజలు అడవులకు ఒంటరిగా వెళ్లకుండా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పులి సంచారంపై కొన్ని వదంతులు వస్తున్నాయని వాటిని నమ్మవద్దని చెప్పారు. పులిని ప్రేరేపించకుండా, ఇబ్బంది పెట్టే చర్యలు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు పులిని పర్యవేక్షిస్తూ సురక్షితముగా అదేవిధంగా సమర్థవంతంగా ఈ ప్రాంత ప్రజలు మనందరం కలిసికట్టుగా బాధ్యతతో అప్రమత్తంగా ఉండే విధంగా కృషి చేద్దామని పిలుపును ఇచ్చారు.


# నవోదయలో శ్రీలక్ష్మి శిక్షణా విద్యార్థుల విజయం



**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** జవహర్ నవోదయ విద్యా సంస్థ నిర్వహించిన ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడులోని శ్రీ లక్ష్మి నవోదయ అండ్ సైనిక్ ట్యూటోరియల్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు 17 మందిలో 10 మంది విద్యార్థులు సీట్లు సాధించి అద్భుత ఫలితాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడులో ఉన్న కోచింగ్ సెంటర్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు కోచింగ్ టీచర్ ఉగ్గిరాల అయ్యప్పను ఘనంగా సన్మానించారు. ఈ విజయానికి ప్రధాన కారణం అయ్యప్ప సార్ అందించిన కృషి, మార్గదర్శకత్వం, క్రమశిక్షణ తో కూడిన నాణ్యమైన బోధన అని తల్లిదండ్రులు ప్రశంసించారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, గ్రామీణ ప్రాంతాల పిల్లలకు ఉత్తమ అవకాశాలు కల్పిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి నవోదయ అండ్ సైనిక్ ట్యూటోరియల్స్ కోచింగ్ సెంటర్ అధినేత ఉగ్గిరాల అయ్యప్ప మాట్లాడుతూ విద్యార్థుల కష్టంతో పాటు తల్లిదండ్రుల సహకారమే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన మేడిది వర్షిత్ తో పాటు మిస్త్రి వెంకట సీతాలక్ష్మి కావ్య, పసగొడుగుల యశస్విని, షేక్ హనిఫ్, దివిలి కుమార్, మేడిది ప్రిన్సి ప్రహర్షిత, బొడ్డేటి బాల శ్రీదుర్గ, చిట్టూరి శ్రీ శివ కుశాల్, రేవూరి దొర దుర్గా ఏసుబాబు, సువర్ణం శ్రీ బాలాజీ అవినాష్ లను ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయకు 8 మంది, ఎటపాక (భద్రాచలం) నవోదయ విద్యాలయకు ఇద్దరు విద్యార్థులు, మొత్తం 10 మంది మొదటి విడతలో ఎంపికైనట్లు తెలిపారు. రెండో విడతలో కూడా మరి కొంత మందికి వచ్చే అవకాశం ఉన్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. అలాగే ఇటీవల విడుదలైన సైనిక్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఆరుగురు అర్హత సాధించినట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి జరగబోయే నవోదయ ఆరో తరగతి ప్రవేశానికి హాస్టల్ సదుపాయంతో పాటు కోచింగ్ ఏప్రిల్ నెలలో ప్రారంభిస్తామని, ఆసక్తిగల తల్లిదండ్రులు తనను సంప్రదించాలని అయ్యప్ప కోరారు.

### ఉద్యమి సభ్యత్వాల నమోదులో

# రాష్ట్రంలో పిఠాపురం అగ్రస్థానం...!




**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో జనసేన 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం రికార్డులు సృష్టిస్తోంది. సుమారు 70,000లకు పైగా సభ్యత్వాల నమోదుతో పిఠాపురం రాష్ట్రంలోనే నెంబర్ 1గా నిలిచింది. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ, చురుకైన కార్యకర్తలకు నాయకత్వ బాధ్యతలు ఇచ్చేందుకు, పార్టీ సభ్యులకు ఆర్థిక దన్ను కల్పించేందుకు బీమా సౌకర్యాన్ని అందించడం ఈ సభ్యత్వాల నమోదు ప్రక్రియ లక్ష్యం. ఫిబ్రవరి 18 న పిఠాపురంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. అలా నెల రోజుల తిరిగే సరికి నియోజకవర్గం మొత్తం మీద 70,000 లకు పైగా ఉద్యమి సభ్యత్వాలు నమోదు పూర్తి అయ్యాయి. మెంబర్ షిప్ టూ లీడర్ షిప్ కు తొలి అడుగు "జనసేన ఉద్యమి" సభ్యత్వం అంటూ పిఠాపురం నియోజకవర్గం నుండే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కావడం ఒక ఎత్తు అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం మీద ఒక్క పిఠాపురం నియోజకవర్గమే సభ్యత్వ పాటు నమోదులో అగ్ర స్థానంలో ఉండటం మరొక ఎత్తు. సమాజంలో మార్పు కాంక్షించే ప్రతీ ఒక్కరికి నాయకత్వ అవకాశాలు కల్పించే ఏకైక పార్టీ జనసేన. మార్పుకు ఉద్యమించే ప్రతీ ఒక్కరిని జనసేన పార్టీ వేదిక మీదకు తీసుకొద్దాం, జనసేనాని పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుద్దాం, మార్పు సాధిద్దాం అంటూ ఇక్కడ సభ్యత్వాల నమోదు కార్యక్రమం శరవేగంగా జరుగుతోంది. పిఠాపురంలో కొనసాగుతున్న జనసేన ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా పురుషులకు ధీటుగా పిఠాపురం టౌనుతో పాటు నియోజక వర్గంలోని వీర మహిళలు కూడా ఇంటింటికీ తిరిగి సభ్యత్వ నమోదు చేస్తున్నారు. పిఠాపురం పట్టణంలో ఇంటింటికి వెళ్లి జనసేన ఉద్యమి అవగాహన, సభ్యత్వాలు చేయించడంలో జనసేన పార్టీ వీర మహిళ పిఠాపురం జనసేన సాధక్ డా. వరలక్ష్మి చేస్తున్న కృషి ప్రశంసనీయం. పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అని చెప్పుకోవడమే కాదు, జనసేన పార్టీ అధినేత, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజక వర్గాన్ని 70,000 ఉద్యమి సభ్యత్వాలతో రాష్ట్రంలోనే నెంబర్ 1 నియోజకవర్గంగా జనసేనాని కంచుకోటగా నిలిచింది అంటూ సామాజిక మాధ్యమాల్లో జనసైనికులు ప్రచారం చేస్తున్నారు. పార్టీ కోసం కష్టపడే జన సైనికులకు గుర్తింపు, నాయకత్వ అవకాశాలు, భద్రత కల్పించడం సభ్యత్వాల ప్రత్యేకత. ఈ విజయంతో పిఠాపురం గడ్డ ... జనసేన అడ్డా అంటూ జనసైనికులు ఆనందడోలికల్లో మునిగి తేలుతున్నారు. జనసేన ఉద్యమి సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలో పిఠాపురాన్ని నెంబర్ 1 గా నిలిపిన పిఠాపురం ప్రజలకు, జనసేన సాధక్ లకు, నాయకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాం అంటూ పార్టీ అగ్ర నేతలు ప్రకటించారు.

# కూటమి వర్సెస్ వైసీపీ

## పరాభవ పంచాంగం ఏమి చెప్పింది?



విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన ఉగాది వేడుకలలో మాడుగుల నాగఫణి శర్మ పంచాంగ పఠనం చేశారు. ఏపీలో అధికార కూటమి విపక్ష వైసీపీల మధ్య రాజకీయ రచ్చ ఒక రేంజిలో సాగుతూనే ఉంటుంది. అది ఏ విషయం అయినా రెండు వైపులా పోటా పోటీగా ఉంటుంది. ఇదిలా ఉంటే కొత్త తెలుగు సంవత్సరాది వచ్చింది. దాని పేరు పరాభవ నామ సంవత్సరం. ఈ ఉగాది వేళ అధికార కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉగాది కార్యక్రమాలను నిర్వహించింది. అదే సమయంలో వైసీపీ కేంద్ర పార్టీ కార్యాలయంలో ఉగాది కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. రెండు చోట్లా పంచాంగ కర్తలు పఠనం చేశారు. అటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బ్రహ్మాండంగా ముందుకు సాగుతుందని పండితులు చెప్పారు. వైసీపీకి అన్నీ మంచి రోజులే అని తాడేపల్లి పంచాంగం చెప్పుకొచ్చింది.

**కూటమికి విజయం :** విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన ఉగాది వేడుకలలో మాడుగుల నాగఫణి శర్మ పంచాంగ పఠనం చేశారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వానికి విజయం సిద్ధిస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం సంకల్పించిన ప్రతీదీ ఫలిస్తుందని స్పష్టం చేశారు. తెలుగు వారు ఏ రంగంలో ఉన్నా అగ్రస్థానంలో ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం నెరవేరుతుందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఖ్యంగా ప్రజాహితంతో ముందడుగులు వేస్తాయని వెల్లడించారు. లగ్నాల ప్రకారం ఈ ఏడాది వర్షపాతం బాగానే ఉంటుందని.అందుకే ఉగాదికి ముందుగానే కురిసిన వర్షం దీనికి సూచిక అని తెలిపారు.ప్రత్యేకంగా ఈ ఏడాది సాంస్కృతిక చైతన్యం కలుగుతుందని వివరించారు. అమరావతి విశ్వనగరంగా ఎదుగుతుందని రాష్ట్రానికి ప్రభుత్వానికి ఆర్థిక ప్రగతి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి విఘ్నాలు లేకుండా సుఖ శాంతులతో ఉంటారని వివరించారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సహా మంత్రులు అంతా ఆనందం వ్యక్తం చేశారు.

**వైసీపీ అనుకూల ఫలితాలు :** ఇక తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఉగాది ఉత్సవాలలో పంచాంగ శ్రవణం చేసిన భాస్కర సుబ్రమణ్య సిద్ధాంతి వైసీపీకి పరాభవ నామ సంవత్సరంలో అన్నీ మంచి ఫలితాలు ఉంటాయని చెప్పారు. ఈ ఏడాది పార్టీకి మంచి పునాది పడుతుందని ఆయన చెప్పుకొచ్చారు. చిన్న ప్రయత్నం చేసినా పెద్ద ఫలితాలే వస్తాయని జోస్యం చేప్పారు. పార్టీకి ఈ ఏడాది బలమైన పునాది పడుతుందని కూడా ఆయన వెల్లడించారు. దీంతో వైసీపీ నేతలలో జోష్ అయితే పెద్ద ఎత్తున కనిపిస్తుంది. మొత్తానికి పోటా పోటీగా జరిగిన కూటమి వర్సెస్ వైసీపీ పంచాంగాలు రెండు చోట్లా ఆనందం కలిగించే విధంగా జోస్యాలు వెలువడడం విశేషం.

### తెలుగు రాష్ట్రాల్లో

# రంజాన్ పండుగ ఎప్పుడంటే..?




దేశవ్యాప్తంగా శవ్వాల్ నెల చందమామ కనిపించకపోవడంతో రంజాన్ పండుగ తేదీపై స్పష్టత వచ్చింది. డెక్కన్ ముస్లిం ఉలేమా కౌన్సిల్‌కు చెందిన కేంద్ర రుయత్-ఎ-హిలాల్ కమిటీ ప్రకటించిన ప్రకారం, భారత్‌లో ఈద్ పండుగను మార్చి 21, శనివారం జరుపుకోనున్నారు. దీంతో పవిత్ర రమజాన్ మాసం శుక్రవారంతో ముగియనుంది. దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలపై స్పష్టత వచ్చింది. డెక్కన్ ముస్లిం ఉలేమా కౌన్సిల్‌కు చెందిన కేంద్ర రుయత్-ఎ-హిలాల్ కమిటీ అధ్యక్షుడు ప్రకటించిన వివరాల ప్రకారం, గురువారం శవ్వాల్ నెల చందమామ కనిపించకపోవడంతో భారత్‌లో ఈద్ పండుగను మార్చి 21, శనివారం జరుపుకోనున్నారు. దీంతో పవిత్ర రమజాన్ మాసం శుక్రవారంతో ముగియనుంది. తెలుగు రాష్ట్రాల్లో కూడా రంజాన్ పండుగ శనివారం జరుపుకోనున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో కేంద్ర రుయత్-ఎ-హిలాల్ కమిటీ తమ నెలవారీ సమావేశాన్ని నిర్వహించింది. శవ్వాల్ నెల చందమామ దర్శనంపై సమగ్రంగా చర్చించి, షరియా ప్రమాణాల ప్రకారం నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు కూడా చందమామ దర్శనంలో భాగస్వాములు కావాలని కమిటీ ముందుగానే విజ్ఞప్తి చేసింది.



### ఈ పరాభవ నామ సంవత్సరంలో

# అందరికీ మంచి జరగాలి

## ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ - పంచాంగ శ్రావణానికి కుటుంబ సభ్యులతో హాజరు






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీపరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఆయన సతీమణి మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ ఆకాంక్షించారు. శ్రీ పరాభవనామ సంవత్సరా (ఉగాది) న్ని పురస్కరించుకుని స్థానిక తిలక్ రోడ్డులోని రెడ్డీస్ కన్వెషన్ హాల్లో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ఉగాది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పంచాగం శ్రవణానికి ఆయన కుటుంబ సభ్యులైన మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భావనీ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నగర తొలి మహిళ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ, ఆయన సోదరి అపర్ణ తదితరులతో కలిసి హాజరయ్యారు. అలాగే వారితో పాటు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా వినాయక పూజ చేసి బ్రాహ్మణులు పంచాగ శ్రవణం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి వినూత్నం, పండుగలు విభిన్నమైనవి అని అన్నారు. ఉగాది పచ్చడి జీవితాన్ని ప్రతిబింబిస్తుందని.. పులుపు, తీపి, వగరు, చేదు, కారం వంటి రుచులు ఉంటాయన్నారు. జీవితంలో కష్టసుఖాలు, ఆనంద దుఃఖాల్లాగే ఈ రుచులన్నీ కలగలిసి ఉంటాయని వివరించారు. తెలుగు పండుగలు సంక్రాంతి మొదలుకొని అన్ని పండుగలకు విశిష్టత ఉందన్నారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే గోదావరి పుష్కరాలు నిర్వహించే గౌరవం తనకు దక్కిందన్నారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజా సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం వెనుకడుగు వేయడం లేదన్నారు.

**జాబ్ క్యాలెండర్ :** తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జాబ్ క్యాలెండర్‌ను కూటమి ప్రభుత్వం ప్రకటించిందన్నారు. నిర్దేశిత సమయంలో పరీక్షలు నిర్వహించి పోస్టుల భర్తీ చేయనుందన్నారు. ఇకపై ప్రతి ఏటా ఉగాదికి ప్రభుత్వ ఉద్యోగాల ప్రకటన ఉంటుందని నిరుద్యోగ యువతకు ఉగాది సందర్భంగా మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారని అన్నారు. యువతకు ఆయన ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని వివరించారు. ఇక పోటీ పరీక్షలకు సిద్ధం కావాలంటూ నిరుద్యోగ యువతకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అలాగే వికలాంగులకు ఉగాది కానుకగా దివ్యాంగ శక్తి పథకం పేరిట ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే సౌలభ్యాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించడం దివ్యాంగులకు ఇచ్చే ప్రాధాన్యతల్లో ఒకటన్నారు.

**నగరాభివృద్ధికి విశేష కృషి :** నగరాభివృద్ధికి తాను విశేషంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. నగరంలో సుమారు రూ. 290 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతుండగా వాటిలో కొన్నింటికి ప్రారంభోత్సవాలకు జరగ్గా మరి కొన్ని ప్రారంభించుకోవాల్సి ఉందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఈ 20 నెలల్లో అనేక సవాళ్లను ఎదుర్కొన్నామన్నారు. మంచి పాలన అందించగలుగుతున్నామన్నారు. నగరంలో ఇంకా అనేక అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని పుష్కరాల నాటికి అన్ని పనులు పూర్తవుతాయన్నారు.

**వైకాపా అన్ని విధాలుగా దిగజారిపోయారు :** కాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని విషయాల్లో చాలా నీచంగా దిగజారిపోతున్నారని మండిపడ్డారు. ప్రతి చిన్న అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తుండడం సరైన విధానం కాదన్నారు. ఈ విషయంలో నగరానికి చెందిన ఒక మాజీ ప్రజా ప్రతినిధి అయితే నీచాతి నీచంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఏది ఏమైనా దేవుడి కరుణ... దయ అందరిపై ఉండి ఈ శ్రీపరాభవనామ సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

### ఆత్మీయ వాతావరణంలో

# సందడిగా సాగిన ఉగాది వేడుకలు

## ప్రకృతితో ముడిపడిన పండుగ ఉగాది
## ఉగాది పురస్కార మహోత్సవంలో ఎంపీ పురందేశ్వరి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రకృతితో ముడిపడిన పండుగ ఉగాది అని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. కాలం ఒక ప్రవాహం లాంటిది, గడిచిన, రాబోయే కాలం ఎలా ఉండబోతుంది అన్నది ఉగాది పంచాంగం అందిస్తుందన్నారు. తెలుగు క్యాలెండర్ మారడమే కాకుండా ప్రకృతి పురి విప్పి నాట్యమాడుతూ, కొత్త చిగురుతో ఆహ్వానం పలికేది ఉగాది అని ఆమె పేర్కొన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కార మహోత్సవం స్థానిక జెకె గార్డెన్స్ లో ఎంపీ పురందేశ్వరి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగింది. ఆత్మీయ వాతావరణంలో సందడిగా సాగిన ఈ వేడుకలో కవిపండితులకు, కళాకారులకు సత్కారం చేసారు. ఈసందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కొత్త సంవత్సరం అందరికీ సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పరాభవ నామ సంవత్సరం అంటే ఓటమి అనే భావనతో చాలా మంది ఆందోళన చెందుతారని, అయితే దుర్గుణాలకు, దురాచారాలకు పరాభవంగా, మంచికి విజయంగా భావించాలన్నది నిగూఢ అర్థం అని ఆమె విశ్లేషించారు. ఉగాది పచ్చడి అంటే షడ్రుచుల సమ్మేళనమని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. చేదు స్వీకరిస్తేనే, వెంటనే తీపి వస్తుందని గుర్తించాలని అన్నారు. పంచాంగం మన జీవన శైలిలో అంతర్భాగమని, రాశుల గమనంతో పాటు మన గమనం ఎలా ఉండబోతుంది అన్నది పంచాంగ శ్రవణం ద్వారా తెలుసుకుని తద్వారా నడుచుకోవడానికి వీలవుతుందని ఎంపీ పురందేశ్వరి అన్నారు. తొలుత విజయశంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల ప్రిన్సిపల్ పసుమర్తి శ్రీనివాస శర్మ శిష్యబృందం నృత్య ప్రదర్శనతో అలరించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం పుల్లెల సత్యనారాయణ పంచాంగ శ్రవణం చేసారు. ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మద్దిపాటి వెంకట్రాజు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా బిజెపి అధ్యక్షుడు పీక్కి నాగేంద్ర, బత్తుల వెంకట లక్ష్మి, ఓలేటి సత్యనారాయణ, తదితరుల చేతులమీదుగా మహామహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి, తెలుగు వెలుగు అరిపిరాల నారాయణరావు, మహామహోపాధ్యాయ దోర్బల ప్రభాకర శర్మ , సిహెచ్. కూర్మయ్య, తలారి వాసు, జిత్ మోహన్ మిత్ర, గూటం స్వామి, చాగంటి మాలతి, శ్రీపాద సీతామహాలక్ష్మీ, గొడవర్తి రమాదేవి, సీనియర్ జర్నలిస్ట్ సత్య తదితరులను సత్కరించారు. అనంతరం ఎంపీ పురందేశ్వరిని మహిళా బృందం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొమ్ముల దత్తు, యర్రా వేణుగోపాలరాయుడు, పైడికొండల మాణిక్యాల రావు, నీరుకొండ వీరన్న చౌదరి, అడబాల రామకృష్ణ, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్, నర్శిపల్లి హారిక, వాడ్రేవు అలివేలు, లక్ష్మీనారాయణ జవ్వార్, మద్దిపాటి రజని, వీరా వీరాంజనేయులు, యానాపు ఏసు, కాలెపు సత్య సాయిరాం, తగరం సురేష్, పడాల నాగరాజు, శ్రీవిద్య, పన్నాల లక్ష్మి సంతోషి, కొత్తపల్లి గీత, శెట్టిపల్లి శివనాగరాజు, మరుకుర్తి నరేష్ యాదవ్, రవిశంకర్, కొల్లాపు శీను, రాము, అధికారుల లక్ష్మి, మీనాక్షి రెడ్డి, రామారావు, అడపా వరప్రసాద్, కందుకూరి రమేష్, డాక్టర్ ఉమా, ఈశ్వర్, పెద్ద ఎత్తున కార్యకర్తలు కూటమి నాయకులు పార్లమెంట్ పరిధిలో ఉన్న పెద్దలు, యువకులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే వేగుళ్ళకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన

# జమాత్ ఇస్లామి హింద్ సభ్యులు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉగాది పర్వదినం అందరికీ శుభాలు చేకూరాలని మండపేట జామాతే ఇస్లామి హింద్ అధ్యక్షులు ఫారూక్ అలి అన్నారు. జమాత్ ఇస్లాం హింద్ ఆధ్వర్యంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ను సత్కరించారు. ఉగాది పర్వదినం సందర్భంగా మండపేట రథం వద్ద గల టిడిపి కార్యాలయం లో గురువారం ఆయన ను కలసి ఉగాది గ్రీటింగ్ కార్డు అందించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా గాంధీనగర్ అల్ అమీన్ మస్జిద్ అధ్యక్షులు ఎండి రహీం ఇమామ్ మౌజాన్ లకు కూటమి ప్రభుత్వం గౌరవ వేతనాలు విడుదల చేసిన సందర్భన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ను దుశ్శలువతో సత్కరించారు. కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జమాత్ ఇస్లాం హింద్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎం షరీఫ్, మండపేట జమాత్ ఇస్లాం హింద్ కార్యదర్శి సయ్యద్ ఇబ్రహీం షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సత్యకు ఉగాది పురస్కారం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి జెకె గార్డెన్స్‌లో ఉగాది పురస్కారాలు నిర్వహించారు. రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి,పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందరేశ్వరి చేతుల మీదుగా టీవీ9 జర్నలిస్టు సత్యకు ఉగాది సత్కారం.. లభించింది.ఎంపీ దగ్గుపాటి పురందరేశ్వరి ఆధ్వర్యంలో జర్నలిస్టు సత్యకు శాలువకప్పి, ఉగాది సత్కార జ్ఞాపికను అందజేశారు.ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి, టీవీ9 మీడియాలో జర్నలిస్టు వృత్తితో పాటు సమాజంలో గాంజా మత్తులో యువత చెడిపోతున్న నేపథ్యాన్ని లఘు చిత్రంగా సామాజిక కోణంలో తీసినందుకుగాను టీవీ9 సత్యకు ఈ ఉగాది సన్మానం లభించింది.. ఉగాది పురస్కార కార్యక్రమానికి ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, బిజెపి శ్రేణులు , కవి మహా పండితులు, పలువురు కళాకారులు హాజరయ్యారు.

### దేశాన్ని శక్తి వంతం చేసేందుకు

# హెడ్గేవార్ విశేష కృషి

## ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ హెడ్గేవార్ జయంతి



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి రూరల్ పిడింగొయ్యి పంచాయతీ వెంకటగిరి-2లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తనుబుద్ధి సూర్య భాస్కరరావు ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ కేశవరావ్ బలిరామ్ హెడ్లేవార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు విచ్చేసి హెడ్గేవార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వీర్రాజు మాట్లాడుతూ ఆయన లక్ష్యం భారత్, జాతిని ఏకం చేయడం, దేశభక్తి మరియు క్రమశిక్షణను.పెంపొందించడం. లక్ష్యంతో ఏర్పడింది ఆర్ఎస్ఎస్ అని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన. ఆర్ఎస్ ఎస్ పెద్దలు రిమ్మలపూడి సుబ్బరాజు మాట్లాడుతూ దేశాన్ని శక్తి వంతం చేసేందుకు హెడ్గేవార్ విశేష కృషిచేసారన్నారు. అనంతరం అసిరమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాల సందర్భంగా గ్రామ ఆడపడుచులతో అమ్మవారికి ఘటాభిషేకం నిర్వహించి అనంతరం అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు యానాపు ఏసు, కర్రి శ్రీనివాస్,ముద్రగడ సూర్యచంద్ర. పోతురాజు శ్రీనివాసరావు, తాడి కోటేశ్వరరావు, ఒలపల్లి రాము, ఈశ్వరరావు, కుబేరరావు, కాళ్ళ మంగదేవి, తదితరులు పాల్గొన్నారు.

# నగర కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రముఖులకు సత్కారం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పరాభవ నామ సంవత్సరం ఉగాది పురస్కరించుకుని రాజమండ్రి నగర కాపు సంఘం అధ్యక్షుడు నందేపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ రంగములలో విశేష సేవలు అందించిన కాపు ప్రముఖులను, సత్కరించడం జరిగినది. డాక్టర్ పంతం అచ్యుత రామారావు డెర్మటాలాజిస్ట్‌గా ఆయన సర్వీసు కాలంలో ఇప్పటివరకు సుమారు 7లక్షల మందికి వైద్య సేవలు అందించగా అందులో 2లక్షల మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించినందుకు, సూరవరపు రామారావు వ్యాపార రంగంలో ప్రింటింగ్, బిల్డర్‌గా రాజమండ్రి లో మొట్ట మొదటి సారిగా అపార్ట్మెంట్ కల్చర్‌ను తీసుకు వచ్చిన బిల్డర్‌గా సమాజ సేవలు గానూ వారి యొక్క సేవలను గుర్తించి ఆయనను, ఎస్‌జీ రామారావు సనియర్ న్యాయవాదిగా సుమారుగా 60 సంవత్సరాలు ఉభయ గోదావరి జిల్లాలలో న్యాయవానదిగా విశేష సేవలు అందించినందుకు, మద్దాల వెంకట సబ్బారావు వెటర్నిటీ ఆఫీసర్ గా వివిధ రకముల జంతువులకు విశేష వైద్య సేవలు అందించి నందుకు అలాగే ఆకుల పోశయ్య ఇరిగేషన్ విభాగము ఉమ్మడి ఉభయ గొదావరి జిల్లాల సూపరిండెంటంటే ఇంజనీరుగా, నదులు కాలువలు, అనకట్టలు నిర్మాణములు విశేష కృషికి ఫలితముగా వారిని మద్దాల వెంకట సబ్బారావు వెటర్నిటీ ఆఫీసర్ గా వివిధ రకముల జంతువులకు విశేష వైద్య సేవలు అందించి నందుకు గానూ వార్ని సత్కరించడం జరిగింది. నగర కావు సంఘం తరపున అధ్యక్ష్యుడు నందేపు శ్రీనివాస్, కార్యదర్శి వక్కపాటి మురళి,ఈ కార్యక్రమానికి సహకరించిన సుంకర గౌతమ్ గిరిదారి ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ వారిని అభినందించారు. కాపు సంఘ యువత అధ్యక్షులు జవ్వాది సూర్య, కోశాధికారి మరియు మీడియా ఇంచార్జ్ సంద్రాని జగదీష్ నాయుడు, అయ్యల గోపి, నారపురెడ్డి సుధ, పల్లపోతుల చెంద్రశేఖర్, వెలమర్తి రమేష్ చంద్ర,బొంతా శ్రీహరి, ఇసుకపల్లి శ్రీనివాస్, అడపా అనిల్, ఒంటెద్దు సూరిబాబు, మద్దాల రవిశంకర్, వడ్డి మురళి, ఆకుల శ్రీనివాస్, కాశీ విశ్వనాథ్, నల్లం ఆనంద్, నారపురెడ్డి సన్నీ, విగ్నేష్, రావిపాటి సురేష్, గంగుమళ్ళ సంతోష్, మేడబోయిన సునిల్, విన్నా వాసు,అల్లాడి రాజు, చక్రపాని,దీపు తదితరులు పాల్గొన్నారు.

# రేపు మందకృష్ణ మాదిగ రాజమండ్రి రాక



**రాజమహేంద్రవరం, నేటి వార్త :** మార్చి 21న తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి రోడ్లు భవనాల శాఖ గెస్ట్ హౌస్ నందు మధ్యాహ్నాం 2గం. లకు స్వర్గీయ డా.దుళ్ల పల్లి సుబ్బారావు సంతాప సభకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రానున్నారు. కావున ఉమ్మడిజిల్లాల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్టు పార్టీ అన్ని అనుబంధం సంఘాల నాయుకులు, అందరూ రావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి డాన్ సూరి మాదిగ పిలుపు నిచ్చారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
సువర్ణావకాశం
₹99/- లకే మీ ప్రకటన!
స్థానిక వ్యాపారాన్ని పదిమందికి పరిచయం చేయండి! అత్యంత తక్కువ ధరకే క్లాసిఫైడ్స్.
ఇల్లు అమ్మకాలు / అద్దెలు
వాహనాల అమ్మకం
ట్యూషన్ & & విద్య
ఉద్యోగ అవకాశాలు
సర్వీసు& రిపేర్లు
ఇతర ప్రకటనలు
ఎందుకు విశ్వం వాయిస్?
అత్యంత తక్కువ ధర (₹99 మాత్రమే)
కాకినాడ పరిధిలో విస్తృత ప్రచారం
సోషల్ మీడియాలోనూ ఉచిత ప్రమోషన్
ఇప్పుడే సంప్రదించండి: 9246033999, 7579339999 9246033999 కాకినాడ కార్యాలయం

# ఆ బిజినెస్ మ్యాన్‌తో అనుష్క పెళ్లి..

## అసలు విషయం చెప్పేసిన స్వీటీ



స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి పెళ్లి వార్తలు రావడం ఇదేమీ మొదటి సారి కాదు. వాటిని ఖండించడం స్వీటీకి కొత్తేమీ కాదు. అయితే ఈసారి అనుష్క పెళ్లి రూమర్లపై ఆమె టీమ్ చాలా ఘాటుగా రియాక్ట్ అయ్యింది. ముఖ్యంగా ప్రతిసారీ అనుష్క ఏజ్ గురించి మాట్లాడడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ఈ మధ్యన పెద్దగా సినిమాలు చేయడం లేదు. ఎన్నో ఆశలు పెట్టుకున్న ఘాటీ బాక్సాఫీస్ వద్ద దారుణంగా బోల్తా పడింది. దీని తర్వాతి ప్రాజెక్టు గురించి అనుష్క టీమ్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సినిమాల సంగతి పక్కన పెడితే.. తన పెళ్లి రూమర్లతో తరచూ వార్తల్లో నిలుస్తోంది స్వీటీ. గతంలో ఎన్నో సార్లు ఆమె పెళ్లి గురించి ప్రచారం జరిగింది. ఆ బిజనెస్ మ్యాన్ తో పెళ్లి, ఆ హీరో తో వివాహం అంటూ వార్తలు పుట్టుకొచ్చాయి. కానీ అందులో ఎలాంటి నిజం లేదని తేలిపోయింది. ఇప్పుడు కూడా ఓ బిజినెస్‌మ్యాన్‌ని అనుష్క పెళ్లి చేసుకోనుందని మళ్లీ రూమర్స్ వచ్చాయి. గతంలోనూ ఇలాంటి రూమర్స్ రాగే అనుష్క పెద్దగా స్పందించలేదు. అయితే ఇప్పుడు మాత్రం ఆమె బాగా సీరియస్ అయ్యింది. ఈ మేరకు అనుష్క పెళ్లిపై వస్తోన్న వార్తలను ఖండిస్తూ ఆమె టీమ్ ఒక నోట్ విడుదల చేసింది. 'ఒకరి జీవితాన్ని రోజువారీ న్యూస్‌గా మార్చేముందు కనీసం అది నిజమా కాదా అని కూడా చూడటం లేదు. ఊహించడం, అంచనా వేయడం, అనధికారిక సమాచారాన్ని పదేపదే ప్రచురించడం ఏ మాత్రం కరెక్ట్ కాదు. ఆమె వయసుపై అనవసరమైన శ్రద్ధ చూపడం, ప్రతి పోస్టులో '44' అనే నంబర్‌ని ఏదో వివాదాస్పదమైన అంశంలా హైలైట్ చేయడం అన్నింటికంటే నిరాశ కలిగించే విషయం. వయసు అంత పెద్ద సమస్య అయితే.. హీరోల విషయంలో కూడా అంత ఉత్సాహం ఎందుకు కనిపించడం లేదు? మహిళలకే ఎందుకు భిన్నంగా ఉంటుంది. అనుష్క శెట్టి తన కెరీర్‌ని ప్రతిభ, గౌరవంతో నిర్మించుకున్నారు. ఆమె ఎప్పుడూ పీఆర్ స్టంట్స్‌పై ఆధారపడలేదు'. 'అనుష్క వ్యక్తిగత జీవితాన్ని రహస్యంగా ఉంచుకోవాలనుకుంటుంది. అలాంటి మహిళను ఇలా టార్గెట్ చేయడం అన్యాయం. ప్రతిఒక్కరూ తమ జీవితంలో జరిగే విషయాలనీ అందరికీ చెప్పాలనుకోరు. ఆ నిర్ణయాన్ని అందరమూ గౌరవించాలి. వివాహం వ్యక్తిగత విషయం. ఇది బ్రేకింగ్ న్యూస్ కాదు. ట్రెండ్ కాదు. కేవలం వ్యూస్ కోసం సెన్సేషనలైజ్ చేయాల్సిన విషయం అంతకంటే కాదు. ఇకనైనా బాధ్యతగా వ్యవహరించండి. హద్దులని గౌరవించండి. ప్రచురించే ముందు నిజమేదో? అబద్ధమేదో పూర్తిగా నిర్ధారించుకోండి. హీరోయిన్లని కూడా హీరోలతో సమానంగా గౌరవించండి' అని అనుష్క టీమ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ గా మారింది.

# ధురంధర్-2 తెలుగు షోలన్నీ రద్దు..



రణ్ వీర్ సింగ్ హీరోగా నటించిన ధురంధర్ ది రివేంజ్ కు బ్లాక్ బస్టర్ టాక్ వచ్చింది. మొదటి పార్ట్ రెండో భాగం చాలా ఎంగేజింగ్ గా ఉందని రివ్యూలు వచ్చాయి. అయితే తెలుగులో ఈ సినిమా చూడాలనుకున్న వారికి మరోసారి నిరాశే ఎదురైంది. తెలుగు ఆడియెన్స్ కు బ్యాడ్ న్యూస్. గతంలో లాగే 'ధురంధర్ 2' మేకర్స్ హ్యాండ్ ఇచ్చేశారు. ఉగాది కానుకగా ధురంధర్ ది రివేంజ్ సినిమా ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. కానీ తెలుగులో ఈ మూవీని చూడాలనుకున్నవారికి చిత్ర బృందం షాక్ ఇచ్చింది. ఇవాళ (మార్చి 19) పడాల్సిన ధురంధర్ ది రివేంజ్ తెలుగు వెర్షన్ షోలన్నీ రద్దయ్యాయి. ఈ మేరకు టికెట్స్ బుక్ చేసుకున్న వాళ్లందరికీ మెసేజులు వెళ్తున్నాయి. త్వరలోనే టికెట్ డబ్బులని తిరిగి ఇచ్చేస్తామని అందులో పేర్కొన్నారు. మరి ధురందర్ 2 తెలుగు వెర్షన్ రిలీజ్ జాప్యానికి కారణమేంటి? అసలు తెరవెనక ఏం జరుగుతోందో తెలియ రావడం లేదు. గతేడాది డిసెంబర్లలో రిలీజైన ధురంధర్ సినిమా ఏకంగా రూ.1300 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. మొదట ఈ సినిమా తెలుగు వెర్షన్ ను కూడా థియేట్లలో రిలీజ్ చేస్తారని ప్రచారం జరిగింది. కానీ అదేమీ జరగలేదు. కేవలం ఓటీటీలో మాత్రమే ధురంధర్ తెలుగు వెర్షన్ స్ట్రీమింగ్ కు వచ్చింది. అయితే ధురంధర్ 2 మాత్రం తెలుగు వెర్షన్ కూడా రిలీజవుతుందని మేకర్స్ ప్రకటించారు. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ ధురంధర్ ది రివేంజ్ రిలీజ్ ఉంటుందని మాటిచ్చారు. ఈ మేరకు తెలుగులోనూ ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. కానీ ఇప్పుడది తప్పారు. మొదట బుధవారం (18వ తేదీన) సాయంత్రం 5 గంటల నుంచి ధురంధర్ రివేంజ్ తెలుగు షోలు ఉంటాయని చెప్పినప్పటికీ వాటిని రద్దు చేశారు. ఈ క్రమంలోనే దర్శకుడు ఆదిత్య ధర్.. రాత్రి 9 గంటల కు ఒక పోస్ట్ పెట్టాడు. ధురంధర్ 2 తెలుగు షోస్ కూడా రాత్రి 9 నుంచి అందుబాటులో ఉంటాయని అందులో పేర్కొన్నాడు. కానీ అదేమీ జరగలేదు. ఇక గురువారం (మార్చి 19) కూడా హైదరాబాద్‌లో ధురంధర్ 2 తెలుగు వెర్షన్ షోలు రద్దయ్యాయి. డబ్బింగ్ ఇంకా పూర్తిగా జరగకపోవడం, చివరి నిమిషంలో హడావుడి లాంటివి ప్రధాన సమస్యలుగా తెలుస్తోంది. ప్రస్తుతానికి బుక్ మై షోలో 20వ తేదీకి ధురంధర్ 2 తెలుగు షోలు ఉన్నాయి. అయితే అవి అయినా వేస్తారా లేదా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది.

## క్రీడా వాయిస్

# చెన్నై టీంకు బిగ్ షాక్..


### టోర్నమెంట్ నుంచి స్టార్ పేసర్ ఔట్.?



ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందు చెన్నై సూపర్ కింగ్స్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ పేసర్ నాథన్ ఎల్లిస్ కండరాల నొప్పితో ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఇది సీఎస్కే జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ. దీంతో అతని స్థానంలో మరొకరి కోసం అన్వేషణ ప్రారంభమైంది. గాయం కారణంగా ఎల్లిస్ ఈ టోర్నమెంట్‌లో పాల్గొనలేడని నివేదికలో తేలింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్‌కు 2026 ఐపీఎల్ ప్రారంభానికి ముందే భారీ ఎదురుదెబ్బ తగిలింది. గత కొన్ని సీజన్లలో సరిగ్గా రాణించలేక ఇబ్బంది పడుతున్న సీఎస్‌కే, ఈసారి ఒక బలమైన జట్టును బరిలోకి దించాలని చూసింది. కానీ, ఐపీఎల్ ప్రారంభానికి ముందే, ఆ జట్టు స్టార్ పేసర్ గాయం కారణంగా మొత్తం సీజన్‌కు దూరమయ్యాడు. ఓ నివేదిక ప్రకారం, ఆస్ట్రేలియా పేసర్ నాథన్ ఎల్లిస్ కండరాల గాయంతో బాధపడుతున్నాడు. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు లేదా ఆ తర్వాత కూడా అతను పూర్తిగా కోలుకునే అవకాశం లేదు. ఈ కారణంగా, అతను ఈ ఏడాది ఐపీఎల్‌లో పాల్గొనలేడు. ఎల్లిస్ లేకపోవడం జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ అని, అతని స్థానంలో మరొకరి కోసం అన్వేషణ ప్రారంభించామని సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ చెప్పినట్లు ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ ఏడాది ఆరంభం నుంచి ఎల్లిస్ కండరాల గాయంతో బాధపడుతున్నాడు. జనవరిలో జరిగిన బీబీఎల్‌లో గాయపడిన ఎల్లిస్, 2026 టీ20 ప్రపంచకప్‌కు ఫిట్‌గా ఉన్నాడు. అతను ఆస్ట్రేలియా తరపున నాలుగు మ్యాచ్‌లలో ఐదు వికెట్లు పడగొట్టాడు. అయితే, ఇటీవల ఆస్ట్రేలియా దేశీయ వన్డే టోర్నమెంట్ ఫైనల్‌లో ఆడిన ఎల్లిస్‌కు ఆ గాయం మళ్లీ తిరగబెట్టింది. 2025 మెగా వేలంలో చెన్నై నాథన్ ఎల్లిస్‌ను రూ. 2 కోట్లకు జట్టులోకి తీసుకుంది. అయితే, ఎల్లిస్ గత ఐపీఎల్‌లో కేవలం ఒక మ్యాచ్ మాత్రమే ఆడి ఒక వికెట్ తీశాడు. అయినప్పటికీ, ఫ్రాంచైజీ అతడిని అట్టిపెట్టుకుంది. కానీ ఇప్పుడు సీజన్ ప్రారంభానికి ముందే అతను మళ్లీ గాయపడ్డాడు.

### వర్షం వల్ల మ్యాచ్‌లు రద్దయితే విజేతను ఎలా నిర్ణయిస్తారు..

# ఐపీఎల్ కొత్త రూల్స్ ఇవే?



ఐపీఎల్ 2026 సీజన్ సమరానికి కౌంట్‌డౌన్ మొదలైంది. మార్చి 28న రజత్ పాటిదార్ నేతృత్వంలోని ఆర్సీబీ, ఇషాన్ కిషన్ సారథ్యంలోని సన్‌రైజర్స్‌తో తలపడనుంది. అయితే, ఈ మెగా టోర్నీపై వరుణుడి నీలినీడలు కమ్ముకున్నాయి. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్‌లు ఆగిపోతే ఫలితం ఎలా ఉంటుందోనని అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం విజేతను ఎలా ప్రకటిస్తారో ఇప్పుడు చూద్దాం.. మార్చి 28 నుంచి మే 31 వరకు జరగనున్న ఐపీఎల్ 2026 సీజన్ సమయంలో ఉత్తర భారత దేశంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా ఏప్రిల్ నెలలో పలు ప్రాంతాల్లో వర్షం మ్యాచ్‌లకు ఆటంకం కలిగించే ప్రమాదం ఉంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థ ఉన్నప్పటికీ, భారీ వర్షం కురిస్తే మ్యాచ్ నిర్వహణ సవాలుగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో అంపైర్లు అనుసరించే నిబంధనలు కీలకం కానున్నాయి.

**ఫలితం కోసం ఐదు ఓవర్ల నిబంధన..**

ఒకవేళ వర్షం కారణంగా ఆట నిలిచిపోతే, మ్యాచ్‌ను పూర్తి చేయడానికి అంపైర్లకు అదనంగా 2 గంటల సమయం ఉంటుంది. నిర్ణీత సమయంలో పూర్తి స్థాయి మ్యాచ్ సాధ్యం కాకపోతే, ఫలితం కోసం కనీసం చెరో 5 ఓవర్ల మ్యాచ్‌ను నిర్వహిస్తారు. ఒకవేళ ఐదు ఓవర్ల ఆట కూడా సాధ్యం కాని పక్షంలో, సూపర్ ఓవర్ ద్వారా విజేతను నిర్ణయించే అవకాశం ఉంటుంది. అయితే మైదానం పరిస్థితిని బట్టి అంపైర్లు తుది నిర్ణయం తీసుకుంటారు.

**పాయింట్ల పంపిణీ ఇలా..**

వర్షం తగ్గకపోయినా లేదా మైదానం ఆటకు అనుకూలించకపోయినా, కనీసం ఐదు ఓవర్ల మ్యాచ్ కూడా నిర్వహించలేని స్థితిలో ఆ మ్యాచ్‌ను రద్దు చేస్తారు. అప్పుడు ఇరు జట్లకు ఒక్కో పాయింట్ చొప్పున (1-1) కేటాయిస్తారు. లీగ్ దశలో ఈ పాయింట్లు ప్లేఆఫ్స్ అవకాశాలను ప్రభావితం చేస్తాయి.

**ఫైనల్ మ్యాచ్ రద్దయితే ఛాంపియన్ ఎవరు?**

లీగ్ మ్యాచ్‌లకు భిన్నంగా ఫైనల్ మ్యాచ్‌కు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ 'రిజర్వ్ డే'ను కేటాయిస్తుంది. నిర్ణీత రోజున వర్షం వల్ల ఆట సాధ్యం కాకపోతే మరుసటి రోజు నిర్వహిస్తారు. ఒకవేళ రిజర్వ్ డే రోజు కూడా వర్షం పడి మ్యాచ్ పూర్తిగా రద్దయితే, లీగ్ దశలో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఉదాహరణకు, పాయింట్ల పట్టికలో ముంబై ఇండియన్స్ రెండవ స్థానంలో, చెన్నై సూపర్ కింగ్స్ మూడవ స్థానంలో ఉండి ఫైనల్ మ్యాచ్ రద్దయితే, ముంబైని ఛాంపియన్‌గా ప్రకటిస్తారు. అయితే, ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు ఇలాంటి పరిస్థితి ఎదురుకాకపోవడం విశేషం.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com